RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 289 పేజీలు - 08 గురువారం 11 సెప్టెంబర్ 2025

## పిడుగుపాటుకు ఏడుగురు మృతి

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 10:** రాష్ట్ర వ్యాప్తంగా పిడుగు పాటుకు ఏడుగురు మృతి చెందారు. నిర్మల్ జిల్లాల్లో ఇద్దరు దంపతులతో పాటు ఒక వ్యక్తి మృతి చెందగా, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో ముగ్గురు కూలీలు మృత్యువాతపడ్డారు. ఖమ్మం జిల్లాల్లో ఒక్కరు పిడుగు పాటుకు బలయ్యారు. నిర్మల్ జిల్లా పెంబి మండలం గుమ్మేన ఏంగ్లాపూర్ గ్రామానికి చెందిన దంపతులు అల్లేపు ఎల్లయ్య, ఆల్లేపు ఏళ్లవ్వతో పాటు బండారు వెంకటిలు గ్రామ సమీపంలో వ్యవసాయ పనులకు వెళ్లారు తిరిగి వస్తున్న క్రమంలో పిడుగు పడటంతో అక్కడిక్కడే మృతి చెందారు. జోగులాంబ గద్వాల్ జిల్లా అయిజ మండలం భూంపురం గ్రామంలో పిడుగుపాటుకు ఐదుగురు గాయపడ్డారు. మండలంలోని మేడికొండ, భూంపురం గ్రామాల మధ్య ఆంజేయులు అనే రైతుకు చెందిన పత్తి చేనులో కూలీ పనిచేసేందుకు పలువురు కూలీలు వెళ్ళారు.సాయంత్రం ఉరుములు, మెరుపులతో చిన్నపాటి వర్షం కురిసింది. దీంతో కూలీలు సమీపంలోని చెట్టుకిందకు వెళ్లారు. ఈ క్రమంలో అకస్మాత్తుగా చెట్టుపై పిడుగు పడటంతో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా భూంపురం గ్రామానికి చెందిన పార్వతమ్మ(22), సర్వేష్ (20), సౌభాగ్యమ్మ(40)లు మృతి చెందగా, ఇద్దరు గాయాలపాలయ్యారు. ఉదయం సంతోషంగా కూలీ పనులకు వెళ్లిన వారు సాయంత్రం విగత జీవులుగా మారడంతో ఆయా గ్రామల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండల పరిధిలోని సత్యనారాయణ పురం గ్రామానికి చెందిన చిన్న మహేష్ పిడుగుపాటుకు గురై మృతి చెందాడు.

# రక్షణ శాఖ భూములివ్వండి

## రాజ్ నాథ్ సింగ్‌కు సీఎం రేవంత్ విజ్ఞప్తి

- హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టాలి
- అత్యవసరంగా స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం
- మెహిదీపట్నం వద్ద స్కై వాక్ ప్రాజెక్ట్
- రాజీవ్ రహదారిలో ఔటర్ వరకు ఆరులేన్ల విస్తరణ
- లంగర్‌హౌజ్‌లో గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ నిర్మాణం
- రాజ్‌నాథ్ సింగ్‌తో కీలక భేటీలో పలు ప్రాజెక్టులపై చర్చ
- చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళి



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10:** ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. కంటోన్మెంట్‌లో రహదారి విస్తరణ, రక్షణశాఖ భూముల బదలాయింపుపై చర్చించారుఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు.. మిగతాది 2లో...

# ‘ఎక్సర్‌సైజ్ జాపడ్’

## భారత్-రష్యా సైనిక విన్యాసాలు

ట్రంప్ హెచ్చరికలు బేఖాతరు..



- రష్యాతో కలిసి సైనిక విన్యాసాలు ప్రారంభించిన భారత్
- ‘ఎక్సర్‌సైజ్ జాపడ్’ పేరుతో వారం రోజుల పాటు కసరత్తు
- నిజ్నీ నగరంలో జరుగుతున్న సంయుక్త సైనిక విన్యాసాలు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10:** అంతర్జాతీయంగా అమెరికా నుంచి తీవ్ర ఒత్తిడి ఎదురవుతున్నప్పటికీ, భారత్ తన చిరకాల మిత్రుడు రష్యాతో స్నేహబంధాన్ని కొనసాగించేందుకే మొగ్గు చూపుతోంది. రష్యా నుంచి ఈరోజు ‘ఎక్సర్‌సైజ్ జాపడ్’ పేరుతో సంయుక్త సైనిక విన్యాసాలను ప్రారంభించాయి.రష్యాలోని నిజ్నీ నగరంలో ఉన్న ములినో ట్రైనింగ్ గ్రౌండ్‌లో ఈ విన్యాసాలు జరుగుతున్నాయి. మిగతాది 2లో...

## దేశవ్యాప్తంగా ఓటర్ జాబితా ‘స్పెషల్ ఇంటెన్సివ్ సర్వే’

- రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులతో సీఈసీ కీలక భేటీ
- జాబితాల సమగ్రతను కాపాడటమే లక్ష్యంగా సవరణ
- ఈసీ చర్యను సమర్థించిన సుప్రీంకోర్టు ధర్మాసనం



## జూబ్లీహిల్స్ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర

### సమీక్షా సమావేశంలో కెటిఆర్ వెల్లడి

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 10:** అక్టోబర్ చివరి వారం లేదా నవంబర్ మొదటి వారంలో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఉంటుందని భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నుంచి భారత రాష్ట్ర సమితి జైత్ర యాత్ర మళ్లీ ప్రారంభం కావాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్, దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీ-ఆర్ మాట్లాడుతూ.. మాగంటి సునీతకు అందరి ఆశీస్సులు ఉంటాయని ఆశిస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భారీ మెజార్టీతో పార్టీని గెలిపించడమే గోపీనాథ్‌కు సరైన నివాళి అని పేర్కొన్నారు. ఓటు-కు రూ.5 వేలు పంచితే గెలుస్తామని కాంగ్రెస్ నేతలు అనుకుంటు-న్నారని ఎద్దేవా చేశారు. మిగతా 2లో...



## ఆర్మీ చేతుల్లోకి నేపాల్ పాలన

- రాజ్యాంగాన్ని తిరగారాయాలంటున్న జెన్ జడ్
- సరిహద్దుల్లో భద్రత కట్టుదిట్టం చేసిన భారత్



**తొలి అక్షరం/ఖాట్మండ్, సెప్టెంబర్ 10:** హిమాలయ హిందూ దేశం ఆర్మీ చేతుల్లోకి వెళ్లింది. ఆర్మీ కంట్రోల్ చేసేందుకు అధికారాన్ని తన చేతుల్లోకి తీసుకుంది. జెన్-జడ్ ఆగ్రహంతో అల్లకల్లోలమైన నేపాల్‌లో పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చేందుకు ఆ దేశ ఆర్మీ రంగంలోకి దిగింది. కర్ఫ్యూ ప్రకటించింది. మరోవైపు, నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్నిరసనకారుల బృందంతో సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో యువ ఆందోళనకారులు తమ డిమాండ్లను వెల్లడించారు. రాజ్యాంగాన్ని తిరిగిరాయాలని డిమాండ్ చేశారు. ఈ యువతరంగం నేపాల్ పాలనలో సమూల మార్పులు ఆశిస్తోంది. దానికి తగ్గట్టుగా కొన్ని డిమాండ్లను ముందుంచింది. ఈ ఉద్యమం ఒక పార్టీ, ఒక వ్యక్తి కోసం కాదు. మిగతా 2లో...

## రాజీనామా ప్రసక్తే లేదు..

### ఏం చేసుకుంటారో చేసుకోండి: రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు

- ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేది లేదని స్పష్టం చేసిన రాజాసింగ్
- ఏం చేసుకుంటారో చేసుకోండంటూ ఎమ్మెల్యే వ్యాఖ్య
- బీజేపీలో కొందరు నేతలు పదవుల కోసం చూస్తూ మాట్లాడటం లేదన్న రాజాసింగ్
- పార్టీ తప్పు చేస్తే మాత్రం తాను ఎదురుతిరుగుతానని వెల్లడి




## జీఎస్టీ పరిధిలోకి పెట్రోల్, డీజిల్ రానట్టే

- భారీ ఆదాయం కోల్పోవడమే ప్రధాన అడ్డంకి అని వెల్లడి
- స్పష్టం చేసిన కేంద్ర పరోక్ష పన్నుల బోర్డు ఛైర్మన్ సంజయ్ అగర్వాల్
- రాష్ట్రాలు అంగీకరిస్తేనే సాధ్యమన్న ఆర్థిక మంత్రి నిర్మల




## వరద ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరం

- అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం
- నిజమైన జర్నలిస్టులకు మేలు జరిగేలా నిర్ణయాలు
- సమస్యలపై మంత్రి పొంగులేటి సమీక్ష

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 10:** ఇటీవల రాష్ట్రంలో ప్రధానంగా కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలు, వరదలతో దెబ్బతిన్న ప్రాంతాల్లో చేపట్టిన సహాయక చర్యలను మరింత ముమ్మరం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మిగతా2లో...



## అవినీతి సొమ్మును కక్కిస్తాం

### రాజకీయ కక్షసాధింపులకు తావు లేదు

### మీడియాతో మంత్రి కోమటిరెడ్డి



## ఆర్మీ చేతుల్లోకి నేపాల్ పాలన

(మొదటి పేజీ తరువాయి)

మొత్తం ఒక జనరేషన్, దేశ భవిష్యత్తు కోసం. కొత్త రాజకీయ వ్యవస్థ ఆధారంగానే శాంతి నెలకొంటుంది. అధ్యక్షుడు, నేపాల్ సైన్యం మా ప్రతిపాదనలను సానుకూలంగా అమలుచేస్తుందని భావిస్తున్నామని ఓ ప్రకటనలో వారు పేర్కొన్నారు. ప్రస్తుత రాజ్యాంగాన్ని తిరిగి రాయాలని, మూడు దశాబ్దాలుగా రాజకీయ పార్టీలు సాగించిన అవినీతిపై దర్యాప్తు జరపాలని కోరుతున్నారు. అలాగే ఈ ఆందోళనల్లో ప్రాణాలు కోల్పోయిన వారిని అమరులుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. నిరుద్యోగాన్ని పారదోలేందుకు, వలసలు అరికట్టేందుకు, సామాజిక అన్యాయాన్ని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. వీరి బృందం ఆర్మీ ప్రతినిధులతో కలిసి అధ్యక్షుడిని కలవనుంది. ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తోన్న భారత్.. సరిహద్దుల వద్ద భద్రతను కట్టుదిట్టం చేసింది. సామాజిక మాధ్యమాలపై నేపాల్ ప్రభుత్వం నిషేధం విధించడంతో ఒక్కసారిగా పెల్లుబికిన ఆందోళనల తీవ్రతకు కేపీ శర్మ ఓలీ ప్రధాని పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. దాంతో తదుపరి ప్రభుత్వం ఏర్పాటయ్యేవరకు పరిస్థితులను చక్కదిద్దేందుకు ఆర్మీ బాధ్యతలు తీసుకుంది. ఈ క్రమంలో సైనికులు రాజధాని కాఠ్‌మాండూ వీధుల్లో పహారా కాస్తున్నారు. ప్రజలంతా ఇళ్లల్లోనే ఉండాలని కోరారు. నిరసనకారులు చర్చలకు రావాలని చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్దెల్ పిలుపునిచ్చారు. ఈ కర్ఫ్యూ వేళ.. విధ్వంసం, దోపిడీ, దాడులు వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నేపాల్ ను ఆనుకొని ఉన్న సరిహద్దు ప్రాంతాల్లో మన దేశం భద్రతను పెంచింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని సరిహద్దు జిల్లాల్లో మార్కెట్లు- మూగబోయాయి. తమ రోజువారీ జీవనానికి ఆటంకం ఏర్పడటంతో స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

## దేశవ్యాప్తంగా ఓటర్ జాబితా 'స్పెషల్ ఇంటెన్సివ్ సర్వే'

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10:** దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ సర్వే-ఎస్ఐఆర్) చేపట్టనున్నట్లు గతంలోనే ప్రకటించిన ఎన్నికల సంఘం.. తాజాగా ఈ విషయంపై రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులతో బుధవారం కీలక సమావేశం నిర్వహించనుంది. రాష్ట్ర ఎన్నికల సంఘాల ప్రధాన అధికారులతో దేశ ప్రధాన ఎన్నికల అధికారి (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ మరికాసేపట్లో భేటీ కానున్నారు. బీహార్ లో ఇటీవల ఈ సర్వే చేపట్టి ఓటర్ జాబితాలో పెద్ద సంఖ్యలో అనర్హులను తొలగించిన విషయం తెలిసిందే. ఎన్నికల ముందు ఈ సర్వే చేపట్టడంపై కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేశాయి. దీనిపై అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) అనే స్వచ్ఛంద సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే, ఈసీ చర్య రాజ్యాంగబద్ధమేనని ధర్మాసనం సమర్థించింది.రాష్ట్రాల ఎన్నికల సంఘం అధికారులతో జరగనున్న సమావేశంలో ఈసీ సీనియర్ అధికారులు ఎస్ఐఆర్‌పై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు సమాచారం. బీహార్ లో ఈ విధానాన్ని అమలు చేసిన తీరును ఆ రాష్ట్ర ఎన్నికల అధికారి వెల్లడించనున్నారు. అక్రమ వలసదారులను తొలగించడంతో పాటు ఓటరు జాబితాల సమగ్రతను కాపాడటమే లక్ష్యంగా ఈ చర్యలు ప్రారంభించినట్లు ఈసీ చెబుతోంది. వచ్చే ఏడాది తమిళనాడు, బెంగాల్, కేరళ, అస్సాం, పుదుచ్చేరిల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది చివర్లోనే దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ నిర్వహించే అవకాశం ఉందని తెలుస్తోంది.

## 'ఎక్సర్‌సైజ్ జాపడ్' భారత్-రష్యా సైనిక విన్యాసాలు

(మొదటి పేజీ తరువాయి)

అంతర్జాతీయంగా అమెరికా నుంచి తీవ్ర ఒత్తిడి ఎదురవుతున్నప్పటికీ, భారత్ తన చిరకాల మిత్రుడు రష్యాతో స్నేహబంధాన్ని కొనసాగించేందుకే మొగ్గు చూపుతోంది. రష్యా నుంచి ఈరోజు 'ఎక్సర్‌సైజ్ జాపడ్' పేరుతో సంయుక్త సైనిక విన్యాసాలను ప్రారంభించాయి.

రష్యాలోని నిజ్నీ నగరంలో ఉన్న ములినో ట్రైనింగ్ గ్రౌండ్‌లో ఈ విన్యాసాలు జరుగుతున్నాయి. సెప్టెంబర్ 10 నుంచి 16వ తేదీ వరకు వారం రోజుల పాటు ఈ కసరత్తు కొనసాగుతుంది. ఇందుకోసం 65 మంది సభ్యులతో కూడిన భారత సైనిక బృందం ఇప్పటికే రష్యా చేరుకుంది. ఉగ్రవాద నిరోధక చర్యలు, సంప్రదాయ యుద్ధ రీతుల్లో ఆధునిక వ్యూహాలను పరస్పరం పంచుకోవడం ఈ విన్యాసాల ముఖ్య ఉద్దేశమని భారత రక్షణ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ కసరత్తు వల్ల ఇరు దేశాల మధ్య రక్షణ సంబంధాలు మరింత బలపడటంతో పాటు, పరస్పర విశ్వాసం, సహకారం మెరుగుపడతాయని పేర్కొంది.రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తుండటంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర అసహనంతో ఉన్నారు. ఈ కారణంగానే భారత్‌పై ఆయన 50 శాతం సుంకాలను విధించారు. ఇటీవల జరిగిన ఎస్‌సీఓ సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రత్యేకంగా సమావేశం కావడం ట్రంప్ ఆగ్రహాన్ని మరింత పెంచింది. ఈ క్రమంలో భారత్‌పై 100 శాతం సుంకాలు విధించాలని ఐరోపా దేశాలపై కూడా ఆయన ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. అయితే, ఈ అంతర్జాతీయ ఒత్తిళ్లను పట్టించుకోని భారత్, తన జాతీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తోంది. రష్యాతో మైత్రిని కొనసాగించాలనే తన నిబద్ధతను చాటుతూ తాజా సైనిక విన్యాసాలను చేపట్టినట్లు స్పష్టమవుతోంది.

## రక్షణ శాఖ భూములివ్వండి

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యంగా, తెలంగాణలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన రక్షణ శాఖ భూములను బదలాయించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం అత్యవసరం అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి రక్షణ శాఖ ఆధీనంలో ఉన్న భూములను రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరారు. ముఖ్యంగా, మెహదీపట్నం రైతుబజార్ వద్ద స్కై వాక్ నిర్మాణానికి భూమి అవసరమని, దీనివల్ల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు లభిస్తాయని చెప్పారు. సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మరో ముఖ్యమైన అంశం రాజీవ్ రహదారి విస్తరణను కూడా ప్రస్తావించారు. హైదరాబాద్-కరీంనగర్-రామగుండంలను కలిపే ఈ రహదారిలో, ప్యాకేజీ జంక్షన్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్ వరకు ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి 83 ఎకరాల రక్షణ శాఖ భూమి అవసరమని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ట్రాఫిక్ రద్దీ గణనీయంగా



తగ్గుతుందని వివరించారు. వీటితో పాటు-, తెలంగాణలో సైనిక్ స్కూల్ ఏర్పాటుపైనా ఈ సమావేశంలో చర్చ జరిగినట్లు- సమాచారం.లంగర్‌హౌజ్ వద్ద గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం 98.20 ఎకరాల రక్షణశాఖ భూములు తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని కోరారు. మూసీ, ఈసీ నదుల సంగమం సమీపంలో 'గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ-' నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. జాతీయ సమైక్యత, గాంధేయ విలువలకు సంకేతంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిలుస్తుందని పేర్కొన్నారు. గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, ధ్యాన గ్రామం నిర్మిస్తామన్నారు. చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ఘాట్లు-, శాంతి విగ్రహం, మ్యూజియం ఏర్పాటు చేస్తామని రాజ్‌నాథ్ సింగ్‌కు సిఎం తెలిపారు. సీఎం వెంట పలువురు తెలంగాణ ఎంపీలు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. రాజ్ నాథ్ సింగ్‌తో జరిగిన ఈ సమావేశం రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులకు ఊతమిస్తుందని భావిస్తున్నారు. ఇదిలావుంటే అణచివేత, దమనకాండపై చాకలి ఐలమ్మ ధిక్కార పతాకాన్ని ఎగురవేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తెలంగాణ గడ్డపై దొరల అహంకారానికి, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 80 ఏళ్ల క్రితమే జంగ్ సైరన్ ఊదిన యోధురాలు అని తెలిపారు. సమ్మక్క, సారలమ్మ, చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించినట్లు గుర్తుచేశారు.

## జీఎస్టీ పరిధిలోకి పెట్రోల్, డీజిల్ రానట్టే

**భారీ ఆదాయం కోల్పోవడమే ప్రధాన అడ్డంకి అని వెల్లడి**

**స్పష్టం చేసిన కేంద్ర పరోక్ష పన్నుల బోర్డు ఛైర్మన్ సంజయ్ అగర్వాల్**

**రాష్ట్రాలు అంగీకరిస్తేనే సాధ్యమన్న ఆర్థిక మంత్రి నిర్మల**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10:**

దేశవ్యాప్తంగా సామాన్య ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్న పెట్రోల్, డీజిల్‌లను వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) పరిధిలోకి తీసుకురావడంపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఆదాయపరమైన చిక్కులను దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుతానికి ఈ రెండు ఇంధన ఉత్పత్తులను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావడం సాధ్యం కాదని కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు (సీబీఐసీ) ఛైర్మన్ సంజయ్ కుమార్ అగర్వాల్ స్పష్టం చేశారు.ప్రస్తుతం పెట్రోల్, డీజిల్‌పై కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకం, రాష్ట్ర ప్రభుత్వాలు విలువ ఆధారిత పన్ను (వ్యాట్) విధిస్తున్నాయి. ఈ రెండు పన్నుల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు భారీ స్థాయిలో ఆదాయం సమకూరుతోందని సంజయ్ అగర్వాల్ వివరించారు. ఈ నేపథ్యంలో, రాబడిని కోల్పోయే ప్రమాదం ఉన్నందున ఇప్పట్లో ఈ నిర్ణయం తీసుకోవడం కష్టమని ఆయన అభిప్రాయపడ్డారు.గత వారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా ఇదే విషయంపై స్పందించారు. చట్టపరంగా ఇంధనాలను జీఎస్టీ పరిధిలోకి తెచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని, అయితే తుది నిర్ణయం రాష్ట్రాల చేతుల్లోనే ఉందని ఆమె తెలిపారు. "రాష్ట్రాలు అంగీకరించి, జీఎస్టీ కౌన్సిల్‌లో పన్ను రేటుపై ఏకాభిప్రాయానికి వస్తే, దానిని చట్టంలో చేర్చడం జరుగుతుంది" అని ఆమె పేర్కొన్నారు.2017 జూలైలో జీఎస్టీని అమలు చేసినప్పటి నుంచి పెట్రోల్, డీజిల్, ఆల్కహాల్ వంటి ఉత్పత్తులను దాని పరిధి నుంచి మినహాయించారు. అనేక రాష్ట్రాలకు వాటి మొత్తం పన్ను రాబడిలో 25 నుంచి 30 శాతానికి పైగా ఆదాయం పెట్రో ఉత్పత్తులపై విధించే వ్యాట్ ద్వారానే వస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రాలు తమ కీలక ఆదాయ వనరును వదులుకోవడానికి సుముఖంగా లేకపోవడమే ఈ విషయంలో ప్రధాన అడ్డంకిగా మారింది.

## జూబ్లీహిల్స్ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర




(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. సీఎం సోదరుడు చెరువులో ఇళ్లు కట్టినా హైడ్రా వెళ్లదని.. కానీ పేదల బస్తీలకు వెళ్లి ఇళ్లు కూలగొడతారని విమర్శించారు. ఉపఎన్నిక కోసం సర్వేలు చేయిస్తున్నాం.. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి బాగుంది. కొన్ని బస్తీల్లో వెనకంజలో ఉన్నాం. అందరూ కలిసికట్టు-గా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి. ఓటర్ల జాబితాలో దొంగ ఓట్లు- ఉంటే తొలగించాలి.. లేనివారివి చేర్చాలి. ఓటు- వేయకపోతే సంక్షేమ పథకాలు బంద్ చేస్తామని.. ఇళ్లు కూలుస్తామని అంటారు. పేదలకు ఇవ్వడానికి డబ్బులు లేవు కానీ మూసీ ప్రాజెక్టుకు డబ్బులు ఉన్నాయట. కేసీఆర్ మళ్లీ సీఎం కావాలంటే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో సత్తా చూపాలి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ మంత్రి కూడా లేరు. మాగంటి గోపీనాథ్‌లాగే తనకూ అండగా నిలవాలని కార్యకర్తలను ఆయన సతీమణి సునీత కోరారు. గోపీనాథ్ ఆశయాలను నెరవేర్చేందుకు అందరమూ కలిసి పనిచేద్దామన్నారు. భారత రాష్ట్ర సమితిలో కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఉందని మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తామని చెప్పారు.

## వరద ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరం

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో భారీ వర్షాలతో జరిగిన నష్టం, ఇప్పటివరకు తీసుకున్న సహాయక చర్యలపై ఆయా శాఖల వారీగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, రాష్ట్ర ప్రకృతి విపత్తుల నిర్వహణా విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సుల్తానియాతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యల వల్ల చాలా వరకు ప్రాణ, ఆస్తి నష్టం తగ్గిందని అన్నారు. సహాయక పనులను మరింత వేగవంతం చేయాలని ఇప్పటివరకు పరిహారాలను విడుదల చేయకపోతే వాటిని వెంటనే విడుదల చేయాలని అధికారులకు సూచించారు. ఏ ఒక్క బాధితుడు పరిహారం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు, కుంటలు, రోడ్ల మరమ్మతులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వర్షాలతో తీవ్రంగా దెబ్బతిన్న జిల్లాలకు రూ.10 కోట్లు-, సాధారణ నష్టం జరిగిన జిల్లాలకు రూ.5 కోట్లను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. సహాయక చర్యలను ఆయా జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని హైదరాబాద్ నుంచి ఆయా విభాగాధిపతులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. వరద సహాయానికి సంబంధించి వినియోగించిన నిధులకు యూసీలను కేంద్రానికి అందించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సమావేశంలో మంత్రిగారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈనెల 13వ తేదీలోగా ఆయా విభాగాలు యూసీలను సమర్పించాలని ఆదేశించారు. అల్పపీడనం కారణంగా వచ్చే రెండు రోజులపాటు- పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్, పంచాయితీరాజ్, హెల్త్, మున్సిపల్, ఆర్బి ,విద్యుత్ తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నిజమైన జర్నలిస్టులకు మేలు జరిగేలా నిర్ణయాలు ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, ఐఅండ్ పిఆర్ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, సీపీఆర్వో జి. మల్సూర్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా అక్రిడిటేషన్ పాలసీ, జర్నలిస్ట్ ల హెల్త్ పాలసీ, జర్నలిస్టుల అవార్డులు, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి హైపవర్ కమిటీ- తదతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ అంశాలపై కార్మిక, ఆరోగ్య, హోం, ఆర్థికశాఖ అధికారులతో త్వరలో మరోసారి సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు.

## రాజీనామా ప్రసక్తే లేదు..

**ఏం చేసుకుంటారో చేసుకోండి:**

**రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు**

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 10:** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఎమ్మెల్యే పదవికి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీనామా చేయబోనని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎవరేమి చేసుకుంటారో చేసుకోండంటూ తీవ్రంగా స్పందించారు. తన రాజకీయ వైఖరిపై వస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.తనను వరుసగా మూడుసార్లు గోషామహల్ నియోజకవర్గ ప్రజలే గెలిపించారని అన్నారు. రాష్ట్రస్థాయి బీజేపీ తనకు ఏ విధమైన మద్దతు ఇవ్వలేదని విమర్శించారు. ఎమ్మెల్యే పదవికి తాను రాజీనామా ఇచ్చే అవకాశమే లేదని తేల్చి చెప్పారు. తాను చెప్పిన మాటల్లో ఏమైనా తప్పు ఉందా అంటే బీజేపీ కార్యకర్తలను అడిగి తెలుసుకోవచ్చునని అన్నారు.కొంతమంది పార్టీ పెద్దలకు భయపడి ఏమీ అనలేకపోతుండవచ్చునని రాజాసింగ్ అన్నారు. వారికి పదవి భయం ఉండవచ్చునని, కానీ తనకు ఎలాంటి పదవి ఆశ లేదని స్పష్టం చేశారు. తాను చేసే ప్రతి వ్యాఖ్య కార్యకర్తలకు మద్దతుగా ఉంటుందని అన్నారు.తన వైఖరి భిన్నంగా ఉంటుందని రాజాసింగ్ స్పష్టం చేశారు. పార్టీ పెద్దలు ఎప్పుడు తప్పు చేసినా, తాను కచ్చితంగా ఎదురు తిరిగి ప్రశ్నిస్తానని ఆయన వెల్లడించారు. పార్టీ ప్రయోజనాల కంటే ప్రజల శ్రేయస్సే తనకు ముఖ్యమని, అందుకోసం ఎవరితోనైనా పోరాడతానని ఆయన పేర్కొన్నారు.తనకు ఢిల్లీ పెద్దలు తరుచూ ఫోన్ చేసి మాట్లాడుతారని, తనకు అధిష్ఠానం పెద్దల ఆశీర్వాదం ఉందని ఆయన అన్నారు. వాళ్లను కలిసి పార్టీలో జరిగిందంతా చెబుతానని వ్యాఖ్యానించారు. తాను ఎప్పటికీ బీజేపీ నేతనేనని, కానీ సెక్యులర్ వాదిని మాత్రం కానని స్పష్టం చేశారు. తాను బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలలో చేరేది లేదని తేల్చి చెప్పారు.

## అవినీతి సొమ్మును కక్కిస్తాం

**రాజకీయ కక్షసాధింపులకు తావు లేదు**

**మీడియాతో మంత్రి కోమటిరెడ్డి**

**తొలి అక్షరం/నల్గొండ, సెప్టెంబర్ 10:** కాళేశ్వరం ప్రాజెక్టు, ఈ- కారు రేస్, ధరణిలో దోచుకున్న సొమ్మునంతా కక్కిస్తాం... పేదలకు అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. అవినీతి సొమ్మను రాబడతామని అన్నారు. బిఆర్ఎస్ నేతలు అవినీతిలో రాజ్యమేలారని మండిపడ్డారు. ఈ మేరకు ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు.. పక్క రాష్ట్రంలో మాజీ మంత్రులు ఎంపీ, ఎమ్మెల్యేలు అరెస్ట్ అవుతున్నారని తెలిపారు. ఇక్కడ అరెస్టులు లేవని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా ఖూనీ చేసిందని ఆరో పించారు. రాజ కీయ కక్ష



సాధింపు చర్యలకు తాము పాల్పడమని, చట్ట ప్రకారమే అన్ని జరుగుతాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కమిటీల ప్రకారమే నిర్ణయాలు ఉంటాయని, ఒక్కో కమిటీ- రిపోర్ట్ వచ్చాక దోషులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎఫ్ - 1 రేసులో క్యాబినెట్ తీర్మానం లేకుండా విదేశీ కంపెనీలకు ఇవ్వడం.. ఎలక్టోరల్ బాండ్లు బీఆర్ఎస్ పార్టీకి వచ్చినట్టు- ఆధారాలు ఉన్నప్పుడు ఎవరు ఆపినా వారి అరెస్టులు ఆగవని ఆయన స్పష్టం చేశారు.

## ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడుగా ఎంపికయిన నాతి రాకేశ్

● శాలువ కప్పి అవార్డుతో సన్మానించిన కళాశాల బృందం



**తొలి అక్షరం/మరిపెడ సెప్టెంబర్ 10:** స్కూల్లో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న మరిపెడ మండలానికి చెందిన నాతి రాకేశ్ ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు.ఈ సందర్భంగా సోమవారం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ప్రశంస పత్రంతో పాటు మెమొంటోను జిల్లా ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ల చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులలో క్రీడా నైపుణ్యాన్నీ నింపుతూ శారీరక ఆరోగ్యాన్ని పెంపొందిస్తూ క్రీడారంగంలో అనేక మంది విద్యార్థులను ప్రతిభవంతులుగా తయారు చేశారని తెలిపారు.పాఠశాల అభినందన కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు వ్యాయామ ఉపాధ్యాయుడ రాకేశ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.మొదటి సారి జిల్లా ప్రైవేట్ ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఎన్నికవ్వడంపట్ల మరిపెడ పేరును జిల్లా స్థాయిలో నిలపడం గ్రామానికి నిజమైన గౌరవం అని పలువురు అభినందనలు తెలియజేశారు.

## టిబి అంతం మనందరి పంతం

● ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కవిత!



**తొలి అక్షరం/నరసింహుల పేట సెప్టెంబర్ 10:** క్షయ వ్యాధి నియంత్రణ క్యాంపు (ITBMBA) ఇంటెన్సిఫైడ్ టీబీ ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రాం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఆదేశాల మేరకు జిల్లా క్షయ వ్యాధి నియంత్రణ అధికారి డాక్టర్ విజయకుమార్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దంతాలపల్లి వైద్యాధికారి డాక్టర్ కవిత పర్యవేక్షణలో భాగంగా బుధవారం ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ నరసింహులపేట గ్రామపంచాయతీలో అనుమానిత క్షయ వ్యాధిగ్రస్తుల క్యాంపు నిర్వహించి క్యాంపులో10 మంది అనుమానిత క్షయ వ్యాధిగ్రస్తులను ఎంపిక చేసి వారికి (ఎక్రే ) పరీక్ష కొరకు GGH హాస్పిటల్ మహబూబాబాద్ 102 వెహికల్ లో పంపించి వ్యాధి నిర్ధారణ వెంటనే ఉచితముగా మందులు ఇవ్వడం ద్వారా సమాజంలో క్షయ వ్యాధి లేకుండా చేయడము జరుగుతుందని క్షయ వ్యాధి నోడల్ పర్సన్ చలపతిరావు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ సందప్ సి హెచ్ ఓ సంజీవరావు, సుజాత హెచ్ ఎస్ భీమా నాయక్ ఎం ఎల్ హెచ్ పి అన్వేష్ పంచాయతి కార్యదర్శి కార్యదర్శి వెంకటేశ్వర్లు ఏఎన్ఎంలు.ప్రసన్న కుమారి, కృష్ణవేణి ఆశాలు జ్యోతి వెంకటలక్ష్మి తో పాటు తదితరులు పాల్గొన్నారు

## కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో గౌడ జర్నలిస్టులకు ఆత్మీయ సన్మానం



**తొలి అక్షరం, ములుగు సెప్టెంబర్ 10:** జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ కమ్యూనిటీ హాల్ లో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న గౌడ జర్నలిస్టులను సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమం కల్లు గీత కార్మిక సంఘం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఉయ్యాల మధుకర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు హాజరై మాట్లాడు తూ కల్లు గీత కార్మికుల ఉద్యమాలను ముందుకు తీసుకొని పోవాలని అలాగే గౌడ జర్నలిస్ట్ లు ఐక్యంగా ఉండి భవిష్యత్తు ఉద్యమాలలో ప్రత్యేకంగా పాల్గొని సంఘం లో భాగస్వాములు కావాలని రవిగౌడ్. శ్రీనివాస్ గౌడ్ లు పిలుపు నిచ్చారు. కార్యక్రమానంతరం గౌడ జర్నలిస్టులను సంఘ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎస్జీవోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడి చైతన్య గౌడ్ దేశిని మహేందర్ గౌడ్. మామిడి సంపత్ గౌడ్. గట్టు ప్రశాంత్ గౌడ్. దేశిని వినయ్ గౌడ్. మొడెం సారంగపాణి గౌడ్. నాగపూరి హరినాథ్ గౌడ్. కోలా కోటి గౌడ్.వేముల సతీష్ గౌడ్.కునూరు మహేందర్ గౌడ్ తో పాటు 15 మంది గౌడ జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

## కెశవ రెడ్డి,రజితా రెడ్డిలను సన్మానిస్తున్నా ప్రధానోపాధ్యాయులు,కృష్ణయ్య



**తొలి అక్షరం/దంతాలపల్లి సెప్టెంబర్ 10:** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం ఉన్నత పాఠశాల దాట్ల కు సి ఎస్ ఆర్ ( కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటీ )నిధులనుండి పాఠశాలకు నలభై లక్షల విరాళం స్థానిక గ్రామ దొరవారు నూకల వృషసేనారెడ్డి పెద్ద కూతురు అయిన రజితా రెడ్డి (పెద్ద బుజ్జమ్మ )అల్లుడు కేశవ రెడ్డి మంచి మనసుతో పాఠశాల భవన నిర్మాణానికి ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా రజితా రెడ్డి మాట్లాడుతూ జన్మనిచ్చిన మా గ్రామ పిల్లల భవిష్యత్తు కోసం పాఠశాలకు నిధులు ఇవ్వడం నాకు ఆనందాన్ని ఇచ్చిందని వివరించారు.తరువాత హెచ్ ఎం మాట్లాడుతూ రజితా రెడ్డి, కేశవ రెడ్డి, పెద్ద మనసుతో మన పాఠశాల కు సి ఎస్ ఆర్ నిధులు ఇవ్వడం మా అదృష్టంగా భావిస్తున్నామని, ఇంకా మీ సహాయ సహకారం ఉంటే ఇంకా భవిష్యత్ లో మన పాఠశాల ను ఉన్నతంగా తీర్చిదిద్దుతామని వివరించారు.ఈ కార్యక్రమం లో విజయ్ కుమార్,రమేష్, సునీత,రామయ్య,సాయికుమార్, రోషిణి, యాకస్వామి, మాధవి,రిషిత,తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ పోరాట స్ఫూర్తితోనే ప్రజా పోరాటాలు నిర్వహించాలి

● సిపిఎం మండల పార్టీ కార్యదర్శి గుండగాని మధుసూదన్



**తొలి అక్షరం/మరిపెడ సెప్టెంబర్ 10:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లో చాకలిఐలమ్మ 40.వ వర్ధంతి కార్యక్రమాన్ని సిపిఎం మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం వీరోచితంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ఐలమ్మ పోరాటం స్ఫూర్తినిచ్చిందని నిజాం నవాబుల నిరంకుశ పాలనకు విసునూర్ దేశముకు రాపాక రామచంద్ర రెడ్డి ఆగడాలను వ్యతిరేకిస్తూ దగా పడుతున్న పేద ప్రజలకు అండగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో సాకలి ఐలమ్మ నడుం బిగించిందన్నారు తన పంటను కాపాడుకునేందుకు దేశ్ముఖ్ గుండాలను ఎదిరిస్తూ ఆంధ్ర మహాసభ స్ఫూర్తితో కమ్యూనిస్టు నాయకులతో పంటలను కాపాడుకొని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఐలమ్మ కీర్తి బావుండగా నిలిచింది అన్నారు పండిన పంటను దోచుకోవడానికి నిజాం నవాబులు దేశ్ము గుండాలు చేసిన కుట్రలను తిప్పికొట్టింది ఐలమ్మ పోరాట స్ఫూర్తి గ్రామాల్లో చైతన్యాన్ని రగిలించింది ఎట్టి చాకిరి వ్యతిరేకంగా పల్లెలన్నీ నిజాం నవాబు విసునూర్ రజాకారులమూకలపై తిరుగుబాటు ఎగురవేసి వీర వనిత అన్నారు సాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో బిజెపి మతోన్మాద విధానాలను రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజలు ప్రజాస్వామిక వాదులు పోరాటాలు నిర్వహించాలని మధుసూదన్ ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సీపీఎం మరిపెడ మండల నాయకులు బాణాల రాజన్న, బోడపట్ల రాజశేఖర్, రేఖ హరీష్, రమేష్, బిక్షం, లాలు,తదితరులు పాల్గొన్నారు

## మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి

● ఉమెన్ డెవలప్ ప్రోగ్రాం మేనేజర్ లతా ప్రతాప్

● మరిపెడ మహిళా వికాస సంఘం వార్షిక మహాసభ






**తొలి అక్షరం/మరిపెడ సెప్టెంబర్ 10:** సమాజంలో మహిళలు పురుషులతో పాటు సమాన హక్కులు సాధించుకుని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఉమెన్ డెవలప్ ప్రోగ్రాం మేనేజర్ లతా ప్రతాప్ అన్నారు. బుధవారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని బాల వికాస కార్యాలయంలో మరిపెడ మహిళ వికాస సంఘం వార్షిక మహసభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు.మహిళలు గ్రూపు లీడర్ లాగా ఉంటూ, వారు అనేక రంగాలలో ముందంజలో ఉండాలని, నాయకత్వం మంచి నాయకుడిని చేసే లక్షణాల సముదాయం కాబట్టి మహిళలు అన్నీ రంగాలలో రాణిస్తూ ముందుకు కొనసాగాలన్నారు. అనాధ పిల్లలు మరియు ఆనాధ వృద్ధుల గురించి సంవత్సరం ఆడిట్స్ రిపోర్ట్స్ గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమెన్ కోఆర్డినేటర్ గోపు జ్యోతి, సెంటర్ మెనేజర్ గంధసిరి ఉపేంద్ర,సహ కోఆర్డినేటర్ జుజ్జురి ఉపేంద్ర, గుగులోత్ కవిత,విలేజి లీడర్లు జి. నీల, కె.వరలక్ష్మి.ఆర్.ఉష, కె.సమ్మక్క, కె.కేధార, గ్రూపు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ముగిసిన టీవైజెఎఫ్ రాష్ట్ర మహాసభలు

● ప్రతి టీ వై జె ఎఫ్ కుటుంబ సభ్యుల్ని కంటికి రెప్పలా కాపాడుతా: రాష్ట్ర అధ్యక్షులు తనుగుల జితేందర్ రావు ● నల్గొండ జిల్లా అధ్యక్షులుగా రెండవసారి బందన కంటి శంకర్, ఉపాధ్యక్షులుగా పుట్టల మధు



**తొలి అక్షరం/మిర్యాలగూడ, సెప్టెంబర్ 10:** హైదరాబాద్లో కాప్రా సర్కిల్లో నీ టీ వై జె ఎఫ్ కార్యాలయంలో డాక్టర్ తనుగుల జితేందర్ రావు ఆధ్వర్యంలో రాష్ట్ర సమావేశం నిర్వహించ జరిగింది. ఈ కార్యక్రమంలో టి వై జె ఎఫ్ అన్ని జిల్లాల అధ్యక్షులను రాష్ట్రజనరల్ సెక్రెటరీనీ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జితేందర్ రావు మాట్లాడుతూ ఎల్లవేళలా యూనియన్ సభ్యులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నల్గొండ జిల్లా అధ్యక్షులుగా బందన కంటి శంకర్, ఉపాధ్యక్షులుగా, పుట్టల మధుని ఎన్నుకున్నారు. ఈ నియామకం జరిపినందుకు రాష్ట్ర అధ్యక్షులు తనుగుల జితేంద్రరావు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని జిల్లాల అధ్యక్షులు మండలాధ్యక్షులు రాష్ట్ర కమిటీ బాధ్యతలు తొలి అక్షరం ఎడిటర్ పస్తం సైదులు పాల్గొన్నారు



## 2028లో బీసీ ప్రభుత్వమే లక్ష్యం: వరిపల్లి అనిల్ కుమార్



**తొలి అక్షరం/నరసింహుల పేట సెప్టెంబర్ 10:** తెలంగాణలో బీసీలకు రాజకీయంగా న్యాయం జరగాల్సిన అవసరం ఉందని రాష్ట్ర బీసీ జేఏసీ యూత్ ఫోర్స్ నాయకుడు వరిపల్లి అనిల్ కుమార్ అన్నారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నాయకత్వంలో త్వరలో బీసీల కోసం ఒక కొత్త రాజకీయ వేదిక ఏర్పాటవుతుందని తెలిపారు."2028 లో బీసీ ప్రభుత్వ ఏర్పాటే మా ముఖ్య లక్ష్యం.ప్రస్తుతం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నాయకత్వం బీసీ ప్రజల్లో విశ్వాసాన్ని రేకెత్తిస్తోంది అని బీసీలకు స్వరాజ్యం కావాలంటే రాజకీయ అధికారమే మార్గం," అని అనిల్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.బీసీల జనాభా అధికమైనప్పటికీ రాజకీయ ప్రాతినిధ్యం తక్కువగా ఉన్నదని, ఇకపై ఆ పరిస్థితిని మార్చేందుకు బీసీ యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రాపోలు విజయ్ కుమార్



**తొలి అక్షరం/దంతాలపల్లి సెప్టెంబర్ 10:** దంతాలపల్లి మండలం ఉన్నత పాఠశాల దాట్ల గణిత ఉపాధ్యాయుడికి తొర్రుర్ డివిజనల్ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వరించింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సన్మాన గ్రహీత గురించి మాట్లాడుతూ మంచి వృత్తి నిబద్ధత,అంకిత భావం,గణితంలో వినూత్న పద్ధతిలో బోధనా భ్యసన కార్యక్రమాలు నిర్వహించడం,గణితం లో అభ్యాసన ఫలితాలు రాబట్టడంలో వారికీ వారే సాటి అని కొనియాడారు. సన్మాన గ్రహీత మాట్లాడుతూ ఈ అవార్డు నాకు రావడం ఇంకా నా బాధ్యతను పెంచిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమేష్,సునీత,రామయ్య, సాయి కుమార్, రోషిణి, మాధవి, రిషిత తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ రఘునందన్‌కు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి పరామర్శ

• ప్రయాణ సమయాల్లో జాగ్రత్తగా ఉండాలి: ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 10:** ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నకేశంపేట మండలం సీనియర్ జర్నలిస్టు సాక్షి రిపోర్టర్ రఘునందన్ ను ఎమ్మెల్సి నవీన్ రెడ్డి పరామర్శించారు.షాద్ నగర్ పట్టణంలో స్థానిక బుగ్గరెడ్డి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జర్నలిస్టు రఘునందన్ ను పరమార్శించి ధైర్యం చెప్పారు.ప్రయాణ సమయాల్లో అందరు జాగ్రత్తగా ఉండాలని,రోడ్డు ప్రయాణాల్లో భద్రత నియమాలను పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.రఘునందన్ కు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచిస్తూ రఘునందన్ త్వరగా కోలుకోవాలని ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కోరారు.తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షులు రాఘవేంద్ర గౌడ్,జర్నలిస్టులు శ్రీశైలం,నరసింహారెడ్డి,పాపిరెడ్డి గూడ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ ఎంపిటిసి రాంచందర్,పోమాల్ పల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నాగిళ్ళ వెంకటేష్, దినేష్ సాగర్,తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ ఆఫీసులో చాకలి ఐలమ్మ వర్ధంతి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 10:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం బుధవారం రోజున మండల పరిషత్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఎంపిడిఓ జే రాములు నాయక్, కార్యాలయం సూపరింటెండెంట్ ఏ లోకేశ్వర్ రెడ్డి, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.





## అల్లం సాయి పార్థివదేహానికి నివాళు లర్పించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దిరాజు రామచంద్రరావు

**తొలి అక్షరం/దంతాలపల్లి సెప్టెంబర్ 10:** మహబూబాబాద్ జిల్లా, దంతాలపల్లి మండల బీజేపి నాయకుడు అల్లం సాయికుమార్, మరణించగా ఆయన పార్థివదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దిరాజు రామచంద్రరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్, గడ్డం అశోక్ కుమార్, గూగులోత్ మదన్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు చిల్పూరి వెంకన్న పొదిళ్ల నరసింహారెడ్డి ఓర్సు పద్మావతి జిల్లా కార్యదర్శి దాన హిందూ భారతి, నాయకులు గాదె రాంబాబు, గుగులోత్ శంకర్ నాయక్, డోర్నకల్ నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ తాడ పూర్ణచందర్ రెడ్డి మహబూబాబాద్ టౌన్ అధ్యక్షులు వెన్నమల అజయ్, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ రాంబాబు నాయక్, నాయకులు వెన్నమల సందీప్, జిల్లా కౌన్సిల్ సభ్యురాలు సారెడ్డి రాణి రెడ్డి, గుండ గాని భరత్, కటోజు గంగాధర్, భూక్య కాంతమ్మ, పాల్వాయి భాస్కర్ తదితరులు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు


## రామన్నపేట పట్టణంలో ఘనంగా ఐలమ్మ వర్ధంతి వేడుక

**- కొండూరు శంకర్ రజక సంఘం మండల అధ్యక్షులు**



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 10:**రామన్నపేటలో సుభాష్ సెంటర్ వద్ద చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ యొక్క పోరాట పటిమను గుర్తు చేసుకుంటూ ఆమెని స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో ఉన్నతంగా ఎదగాలని రామన్నపేట మండల వృత్తిదారుల సంఘం అధ్యక్షుడు కొండూరు శంకర్ గుర్తు చేశారు శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర సంఘం కమిటీ సభ్యులు మండల కార్యదర్శి అనుగంటి స్వామి జిల్లా రజకసంఘం అధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య జిల్లా కమిటీ సభ్యులు వడ్లకొండ రమేష్ పొన్న ఉప్పలయ్య బోనగిరి శీను. మండల కమిటీ సభ్య లు నడిగోటి రమేష్ బొడ్డుపల్లి వెంకట్ రజక సంఘం పట్టణ అధ్యక్షులు అక్కెనపల్లి లింగయ్య మంద కృష్ణయ్య దామెర నరసింహ కల్లూరి నరసింహ మరియు వివిధ గ్రామాల నుంచి వచ్చినటువంటి గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు

## వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప మహిళ: రామన్నపేట ఎమ్మార్వో



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 10:**రామన్నపేట ఎమ్మార్వో లాల్ బహదూర్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ నందు వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు జరుపుకున్నారు రామన్నపేట ఎమ్మార్వో లాల్ బహదూర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తనకున్న ఐదెకరాల భూమి ఉన్న పంటను దొరల చేతిలోకి పోకుండా పోరాటం చేసిన గొప్ప మహిళ అని తెలిపినారు

## నోటీసు బోర్డులో పోలంగ్ స్టేషన్లు ఓటరు లిస్టు తుది జాబితా



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 10:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం బుధవారం రోజున మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిటిసి, జడ్పీటీసీల ఓటర్ల తుది జాబితా నోటీసు బోర్డులో పెట్టటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జె రాములు నాయక్, సూపరింటెండెంట్ ఏ లోకేశ్వర్ రెడ్డి, కార్యాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించిన విద్యార్థులు

**● గవ్వ.జ్యోతి రామన్నపేట ఎంఈఓ**







**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 10:**పదవ తరగతి మొదటి మూడు స్థానాలకువిద్యార్థులకు నగదు బహుమతి అందించిన రిటైర్డ్ ఉపాధ్యాయురాలు మరియా మేడంరామన్నపేట మండలం గర్ల్స్ హైస్కూల్లో సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు తమ ఉపాధ్యాయులకు విద్యార్థినిలు శాలువాలతో సత్కరించి వారి యొక్క ఆశీస్సులు తీసుకున్నారు అనంతరం రిటైర్డ్ ఉపాధ్యాయురాలు మరియా మేడం పదవ తరగతి ఎస్ఎస్సి ఎగ్జామ్లో మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులకు వరికుప్పల. వర్షిని 533 మార్కులు మొదటి బహుమతి(3000) గోగు నవ్య రెండవ బహుమతి 513 మార్కులు (2500) చెన్నగోని. శ్రీ నిత్య మూడో బహుమతి 500 మార్కులు ( 2000) చొప్పున ప్రతి సంవత్సరం ఇస్తూ వస్తున్నది అందులో భాగంగా ఈ సంవత్సరం గురుపూజోత్సవం సందర్భంగా తన కుమారుడు కుమార్ సార్ తో కలిసి విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేసినారు అనంతరం ఆమె మాట్లాడుతూ ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు తిరుగుతారని నేటి విద్యార్థులురామన్నపేట ప్రభుత్వ గర్ల్స్ హై స్కూల్ కి భవిష్యత్తు తరాలని తెలిపినారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక ఎంఈఓ హై స్కూల్ హెడ్మాస్టర్ గవ్వజ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు వారి యొక్క బంగారు భవిష్యత్తును పాఠశాలలో మాత్రమే నిర్ణయించబడుతుంది అని దేశానికి ప్రథమ పౌరురాలు ఒక మహిళా అని స్త్రీ అంటేనే ఈ సృష్టికి మూలం అని విద్యార్థులకు ప్రతి సంవత్సరం నగదు బహుమతి ఇస్తున్న మరియా మేడం వారి కుమారుడు కుమార్ సార్ అభినందిస్తున్నాను అని పాఠశాలలో ప్రతి ఒక్క ఉపాధ్యాయురాలు క్రమశిక్షణతో సమిష్టి సేవతో కృషి పట్టుదలతో విద్యార్థులకు చక్కని బోధనలు చేస్తున్నారని నాడు సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయులకు ఒక దిక్సూచిగా నిలవడం రాబోయే భవిష్యత్ తరాలకు కూడా ఆయన పేరు చిరస్మరణీయంగా మిగులుతుంది అని తెలిపినారు అలాంటి కమిట్మెంట్తో పనిచేసే ఉపాధ్యాయులు ప్రస్తుతం పాఠశాలలో ఉన్నారని విద్యార్థులను రాబోయే రోజుల్లో మండల స్థాయిలో ఉత్తమ ర్యాంకులు వచ్చే విధంగా పనిచేస్తారని తెలిపినారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సుజనా మేడం లక్ష్మీ సామ్రాజ్యం మేడంశివ పార్వతి మేడం రహీ మున్నిసా మేడం స్వరూప రాణి మేడం నాగజ్యోతి మేడం తదితరులు పాల్గొన్నారు

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుని సన్మానించిన రామన్నపేట బిజెపి నాయకులు




**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 10:**బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ సమస్యలపై వివరించడం జరిగింది అలాగే నూతనంగా నియమింపబడ్డ రాష్ట్ర పదాధికారులని కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గం ఇన్చార్జి నకిరేకంటి మొగులయ్య ఆధ్వర్యంలో వారిని కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా నియమితులైన వేముల అశోక్ కి తుళ్ల వీరేందర్ గౌడ్ ని మరియు బూర నర్సయ్య గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నీ బిజెపి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన తూటుపెల్లి రవికుమార్ ని కలిసి నకిరేకల్ నియోజకవర్గం జిల్లా మండల నాయకులు సన్మానం చేయడం జరిగింది అదేవిధంగా నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి కొరకు సహకరించాలని వారిని కోరడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వనం అంజయ్య బిజెపి జిల్లా నాయకులు ప్రభాకర్ కొరివి శంకర్ గుడుగుంట్ల సాయన్న దావనూరు వెంకటేష్ అంశాల అనిల్ మరియు బిజెపి మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి గర్రె మురళి మెడబోయిన శీను బుడిగ సైదులు పిట్టల వెంకట్ జంగిలి సత్యనారాయణ బట్టి రమేష్ ఏనూతుల సురేష్ సూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## మొక్క నాటిన ఘన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 10:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో భూమికోసం భుక్తి కోసం వెట్టి సాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువన ప్రపంచానికి చాటి చెప్పిన మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన వీర వనిత చాకలి ఐలమ్మ ను స్మరించి వర్ధంతి సందర్భంగా, వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య పెద్దపల్లి జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కలకొట్ల విజయభాస్కర్ వారి ఆధ్వర్యంలో వారిచే కార్యాలయం ఆవరణంలో ఉసిరి జామ వేప మొక్కలను నాటించడం జరిగింది. ఈ సందర్భంగా జెడి డాక్టర్ విజయ భాస్కర్ గారు మాట్లాడుతూ వరంగల్ జిల్లా నెక్కొండ మండలం వాస్తవ్యులు నల్లగొండ సమ్మయ్య పశుగణాభివృద్ధి సంస్థలో గోపాలమిత్ర గా విధులు నిర్వహిస్తూ కాలుష్యం నివారించడానికి పర్యావరణం పరిరక్షణ కొరకు పాటుపడుతూ కొన్ని వేల మొక్కలు నాటడం వాటిని సంరక్షించడం చెట్లను పెంచడం భవిష్యత్తు తరాలకు మానవాళి పశు పక్షాదులకు ఉపయోగపడడానికి గొప్ప వరం. ఇతను సేవ దేశానికి ఆదర్శనీయం అన్నారు. మునుముందు ఇంకా లక్షలలో మొక్కలను నాటాలని విస్తరించి పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని సమ్మయ్య కు శాలువతో సత్కరించి అభినందించారు.కరీంనగర్ జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ డాక్టర్ సత్య ప్రసాద్ రెడ్డి పెద్దపల్లి పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి. శ్రీదేవి వెటర్నరీ అసిస్టెంట్ డాక్టర్లు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వనంలో గౌడ సంఘం మిద్దెల కార్యక్రమం తాళ్లు పంచడం

**● గౌడ సంఘం అధ్యక్షులు చింతల వేణు గోపాల్ గౌడ్**

**● ఉపాధ్యక్షులు గంగపురి చంద్రమౌళి గౌడ్**





**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 10:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కొర్పోల్ గ్రామంలో గౌడ సంఘ సభ్యులంతా కంఠ మహేశ్వరుని కి కొబ్బరికాయలు పూజా కార్యక్రమాలు చేపట్టిన తర్వాత, మిద్దెల కార్యక్రమం మరియు ఈ సంవత్సరానికి గాను తాళ్లు పంపకం కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా గౌడ సంఘ సభ్యులు అంత కలిసి గౌడ కులస్తుల కుల దైవాలైనటువంటి ఏడు తాళ్ల ఎల్లమ్మ, వనం మైసమ్మ కంఠ మహేశ్వరునికి బెల్లం శాఖా,కొబ్బరికాయలను సమర్పణ పూజా కార్యక్రమాలు అనంతరం ఈ సంవత్సరానికి గాను తాళ్ల పంపుట కార్యక్రమాన్ని గౌడ సంఘం అధ్యక్షుడు చింతల వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు గంగాపురి చంద్రమౌళి గౌడ్ , సారుకొల్ల గౌడ్ గంగపురి పెద్ద వెంకన్న , బొట్టు పెద్ద మనిషి కొయ్యడ సాంబమూర్తి, మిగతా గౌడ సంఘ సభ్యులు పెద్దలు చింతల వీరస్వామి గౌడ్ , కొయ్యడ వెంకన్న గౌడ్, కొయ్యడ సాంబయ్య గౌడ్ , కొయ్యడ సంతోష్ గౌడ్ , కొయ్యడ అనిల్ కుమార్ గౌడ్ , బత్తిని ఎల్లయ్య గౌడ్ , కొయ్యడ వీరస్వామి గౌడ్ ,కొయ్యడ పెద్ద వెంకన్న గౌడ్, కొయ్యడ రాజు గౌడ్, పొదిల సాంబయ్య గౌడ్ , చింతల నవీన్ గౌడ్, ఘంగపురి రవి గౌడ్,చింతల యాకన్న గౌడ్, సతీష్ గౌడ్, కొయ్యడ ఐలయ్య గౌడ్ , గంగపురి సుధాకర్ గౌడ్, నర్మెటి విజేందర్ గౌడ్, మాదాటి ఐలయ్య గౌడ్,ఈ కార్యక్రమంలో పాల్గొన్న గౌడ సంఘ సభ్యులు పలువురు పాల్గొన్నారు.


## తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 10:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో తెలంగాణ రైతాంగ పోరాటంలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన రజక సంఘం సభ్యులు ఈ సందర్భంగా ఆమె చేసిన పోరాటాన్ని స్మరించుకుంటూ స్థానిక నెక్కొండ హై స్కూల్ సెంటర్లో వారి చిత్రపటానికి రజక కులస్తులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.వీరనారి చాకలి ఐలమ్మకు జోహార్లు..! తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన చాకలి (చిట్యాల) ఐలమ్మ తెలంగాణ పోరాట స్ఫూర్తికి నిదర్శనమని అన్నారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన విప్లవ నిప్పుకణిక ఐలమ్మ, భూమి కోసం, భుక్తి కోసం తిరుగుబాటు చేసి ప్రజా వ్యతిరేక పాలనపై దండెత్తిందని గుర్తు చేశారు. చాకలి ఐలమ్మ పోరాటాలను, త్యాగాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతోనే చాకలి ఐలమ్మ జయంతిని ప్రతి సంవత్సరం అధికారికంగా నిర్వహిం చాలని నిర్ణయించారని రజక కులస్తులు పేర్కొన్నారు. బహుజన చైతన్యానికి, మహిళా ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు.చాకలి ఐలమ్మ విగ్రహధాత చల్లా రఘోత్తం రెడ్డి , రజక కుల పెద్ద మనుషులు రామారపు వీరస్వామి, రామారపు లక్ష్మీ నారాయణ, రజక కులస్తులు బొడ్డుపెల్లి రాజు, రామారపు రాము, రామారపు భద్రయ్య, రామారపు రాము, రామారపు విజయ్, పొట్లపల్లి వీరస్వామి, రామారపు సారయ్య, పైండ్ల కుమార్, సురేష్, రామారపు లింగయ్య, బండి రామస్వామి, పొట్లపల్లి సురేష్, పొట్లపల్లి రాజు, బండి నరేష్, రామారపు విజేందర్, రామారపు రఘు, పొట్లపల్లి రాజు, రామారపు మహేష్, రామారపు యశ్వంత్ స్థానికులు మహమ్మద్ మధర్, నేతుల సారంగపాణి, తాళ్ళపెల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రజక సంఘం ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 10:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం బుధవారం రోజున మండల కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోతురాలు వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలను ఆదర్శ రజక సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా రజక సంఘం అధ్యక్షుడు ఎలిమినేటి మురళీకృష్ణ మాట్లాడుతూ నైజాం రజాకార్ల అరాచకాలను, విసునూరు దొర దౌర్జన్యాలను ఎదిరించిన వీర వనిత పోరాట చరిత్ర మర్చిపోలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర నాయకులు ఎలిమినేటి బుచ్చయ్య, సంఘం ప్రధాన కార్యదర్శి పైళ్ల ప్రశాంత్, ఐలమ్మ విగ్రహ నిర్వహణ కమిటీ చైర్మన్ ఎలిమినేటి నగేష్, సీనియర్ నాయకులు పాత్రికేయులు ఎలిమినేటీ జహంగీర్, సంఘం మాజీ అధ్యక్షులు వెల్మెకన్నె సత్యనారాయణ, ఎలిమినేటి నరసింహ, సంఘం నాయకులు ఎలిమినేటి రామస్వామి, ఎలిమినేటి యాదయ్య, బాసాని రాములు, ఎలిమినేటి కనకయ్య, ఎలిమినేటి శ్రీనివాస్, పోతుగంటి ఉప్పలయ్య, బాసాని చంద్రయ్య, ఎలిమినేటి వెంకటేష్,వెల్మకన్నె ప్రశాంత్,ఎలిమినేటి సత్తయ్య, ఎలిమినేటి కిరణ్, బాసాని శంకరయ్య,ఎలిమినేటి చంద్రయ్య,పైళ్ల యాదయ్య , గౌరారం స్వామి, పైళ్ల శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.



# గొలనుకొండ కుమ్మర సంఘం ఎన్నిక ఏకగ్రీవం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 10:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గొలనుకొండ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సమావేశం బుధవారం నాడు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా ఆలేరు మండల కన్వీనర్ గంగాధరి సుధీర్ కుమార్, కో కన్వీనర్ జివికపల్లి సత్యనారాయణ హాజరై కార్యక్రమాన్ని నడిపించారు. ఈ సమావేశంలో గొలనుకొండ గ్రామశాఖ నూతన కమిటీలో గ్రామశాఖ అధ్యక్షునిగా కట్కూరి బాలస్వామి, ఉపాధ్యక్షుడిగా కట్కూరి రాములు, ప్రధాన కార్యదర్శిగా కట్కూరి ఆంజనేయులు, కోశాధికారిగా కట్కూరి శివకుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ గంగాధరి సుధీర్ కుమార్ మాట్లాడుతూ "మన కుమ్మరి సంఘం కేవలం ఒక సంస్థ కాదు, ఇది మన గౌరవం, మన ఐక్యత, మన భవిష్యత్తు. మన పూర్వీకులు మట్టి చక్రం మీద చెమటోడ్చి కుటుంబాలను నిలబెట్టారు. వారు అందించిన వృత్తి జీవనాధారం మాత్రమే కాకుండా, మన సంస్కృతికి ప్రతీక. కాలం మారినా మన విలువలు, మన ఐక్యత మాత్రం ఎప్పటికీ మారకూడదు. సంఘం బలపడాలంటే ఒక్కొక్కరం కాకుండా అందరం కలసి నడవాలి" అని అన్నారు. కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గంగాధరి సత్తయ్య, గంగాధరి పరమేశ్వర్,నిడిగొండ ఆంజనేయులు,గంగాధరి కిరణ్ కుమార్,కట్కూరి రామస్వామి, కట్కూరి యాదగిరి,కట్కూరి బిక్షపతి,తీగుళ్ల బాలయ్య, కట్కూరి ఎల్లయ్య,కట్కూరి చిన్న యాదగిరి,కట్కూరి నరసయ్య, కట్కూరి సత్యనారాయణ, కట్కూరి పెద్ద బాలరాజ్,కట్కూరి చిన్న బాలయ్య,కట్కూరి ఇస్తారి, కట్కూరి స్వామి,కట్కూరి నరేష్, గొలనుకొండ గ్రామ కుమ్మర కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 10:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో బుధవారం రోజు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి ఆమెకు ఘనంగా నివాళులర్పించడం జరిగింది. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కామిటికారి కృష్ణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్డేమాన్ నరేందర్, మాజీ అధికార ప్రతినిధి తునికి దశరథ, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎలగల వెంకటేష్, సీనియర్ నాయకులు బడుగు జాంగిర్, సముద్రాల శ్రీనివాస్, కళ్లెం రాజ్, వైస్ ప్రెసిడెంట్ ద్వారపు రమణ, సుక్కరాజు, బీజేవైఎం కంతుల శంకర్ ,మండల కార్యదర్శి బైరి మహేందర్ గౌడ్,భూత్ అధ్యక్షులు గుర్రం నరసింహులు,కటకం వెంకటేష,తీరాల రాజేశ్వర్, పరమణి స్వామి,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మకు నివాళులర్పించిన ఎస్.కె చాంద్ సార్




**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 10:**రామన్నపేట లోని సుభాష్ సెంటర్ వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మైనార్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ షేక్ చాంద్, సిపిఐ జిల్లా నాయకులు ఎర్ర రమేష్ గౌడ్ లు ఐలమ్మ ఫోటోకు పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన చాకలి (చిట్యాల) ఐలమ్మ తెలంగాణ పోరాట స్ఫూర్తికి నిదర్శనం. తొలి భూ పోరాటానికి నాంది పలికిన విప్లవ నిప్పుకణిక ఐలమ్మ, భూమి కోసం, భుక్తి కోసం తిరుగుబాటు చేసి ప్రజా వ్యతిరేక పాలనపై దండెత్తింది. చాకలి ఐలమ్మ పోరాటాలను, త్యాగాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతోనే తెలంగాణ ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతి,వర్ధంతిని ప్రతి సంవత్సరం అధికారికంగా నిర్వహిస్తుంది. బహుజన చైతన్యానికి, మహిళా ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నామన్నారు. నివాళులు అర్పించిన వారిలో బొడ్డుపల్లి లింగయ్య , వరికల్లు గోపాల్, బాలగోని నరసింహ, గంగాపురం వెంకటయ్య ,భూపతి నరసింహ, గుజ్జుల సంజీవరెడ్డి, షేక్ ఇమామ్ సాబ్ ,జగన్నాథం పంతులు, కల్లూరి మల్లేశం ,ఎర్ర సత్తయ్య , వీరమల్ల నర్సింహ్మా,,మల్లేశం తదితరులు పాల్గొన్నారు..

# చౌటుప్పల్ బస్టాండ్ ఆవరణలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 10:**వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకం ఆనాడు భూస్వాములకు వ్యతిరేకంగా, భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన ధీరశాలి వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి అన్నారు. ఆయన బుధవారం రోజు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ పట్టణంలోని బస్టాండ్ ప్రాంగణంలో ఆమె విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించి మాట్లాడుతూ కొంగు నడుము చుట్టి దేశ్ ముఖ్ దొరలని తరిమికొట్టి, తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది పలికిన బహుజన వీరవనిత చాకలి ఐలమ్మ అని ఇంద్రసేనారెడ్డి అన్నారు. మండల రజక సంఘం ప్రధాన కార్యదర్శి సామకూర యాదయ్య అధ్యక్షతన జరిగిన మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,మాజీ సర్పంచ్ ముకుటులోజు దయాకరాచారి, రజక సంఘం నాయకులు బాతరాజు యాదయ్య, అంజయ్య,పాలమాకుల అశోక్, కానుగు శివ, మలిగే బసవయ్య, తూర్పాటి శంకర్, వర్కల రాము, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 10:**యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ ఈ సందర్భంగా మాట్లాడారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా విప్లవ జోహార్లు తెలియజేస్తూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ .తన పంట పొలాలను కాపాడుకోవటంకోసం విస్నూర్ దొర గూండాలకు ఎదురొడ్డి కొంగునడుముకు చుట్టి కొడవలి చేతబట్టి సివంగిలా తిరగబడింది. వీరతెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని రగిల్చిన అగ్నికణం ఐలమ్మ . మట్టి మనుషులను ఒక్కటి చేసి మహాయోధులుగా తీర్చిదిద్ది బాంచన్ దొరా అన్న బక్క జిక్కిన పేదలతో బందుకూలు పట్టించి విప్లవ భావాలు మండించిన ఐలమ్మ. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయం కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ,విజిలెన్స్ కమిటీ మెంబర్ సురపంగ శివలింగం,పడగల ప్రదీప్,జిల్లా కార్యదర్శి బండారి శివశంకర్,ఎక్కిరి కృష్ణ ,కోటి రమేష్,అద్దె సాయి,అశోక్ ,పిట్టల బాలరాజ్ నాగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# గాయపడ్డ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బిఆరెస్ రాష్ట్ర నాయకులు కేహెచ్చ్ఆర్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 10:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరేళ్ల గ్రామానికి చెందిన గద్దం రవి మూడు రోజుల క్రితం వినాయకుడి నిమజ్జనం కార్యక్రమంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పైన నుండి జారీ పడి వారి చేతి ట్రాక్టర్ టైర్ కింద పడటంతో చేతికి గాయం అయ్యి నాగోల్ సాయి మారుతి హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వారిని కూరెళ్ల తాజామాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్ పరామర్శించారు. అనంతరం వారి కుటుంబానికి కేహెచ్చ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆరెస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో 10,000/- ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులకు అందించటం జరిగింది.


# సుశ్రుత గ్రామీణ వైద్యులకు సీజనల్ వ్యాధులపై అవగాహన

- నారపల్లిలోని గణ శ్రీసాయి హాస్పిటల్ ఆధ్వర్యంలో..



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 10:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండల కేంద్రంలోని వై బి ఆర్ ఫంక్షన్ హాల్లో నారపల్లిలోని గణ శ్రీ సాయి (జిఎస్ఎస్)హాస్పిటల్ ఆధ్వర్యంలో సుశ్రుత గ్రామీణ వైద్యులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిఎస్ఎస్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ రఘురాం నాయక్ మాట్లాడుతూ ప్రస్తుతం వైరల్ ఫివర్స్,దగ్గు,జలుబు, టైఫాయిడ్,డెంగ్యూ తదితర వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిఎస్ఎస్ హాస్పిటల్ డైరెక్టర్లు సూర్య వంశీ,మధు,సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు బిఎల్ నారాయణ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి అంబటి రవి కిరణ్ నేత,జిల్లా ఉపాధ్యక్షులు వంగ శ్రీనివాస్ నేత, జిల్లా కార్యవర్గ సభ్యులు సూదగాని లక్ష్మయ్య గౌడ్,జిల్లా నాయకులు అంబటి రాజయ్య నేత,మండల ప్రచార కార్యదర్శి మస్కు నరేందర్,గుర్రం మల్లేష్ నేత,జిఎస్ఎస్ హాస్పిటల్ బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ ఫణి కుమార్,జిఎస్ఎస్ మార్కెటింగ్ పిఆర్ఓలు నవీన్, రవి,గోపి,శివ,సుశ్రుత గ్రామీణ వైద్యులు అశోక్,శ్రీనివాస్, అంజిరెడ్డి,దేవదాస్, లక్ష్మణ్,అత్రి , శ్రీనివాస్, ప్రసాద్,నాగరాజు, శ్రీనివాస్,రాజ్ కుమార్,ఎల్లారెడ్డి, మధు,రాజు,మచ్చగిరి, చందు, శ్యామ్ బాబు,శ్రావణ్ కుమార్, ఉపేందర్,నరేష్,మధు,తదితరులు పాల్గొన్నారు .

# తుర్కల రేపాక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఎన్నిక



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 10:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తుర్కల రేపాక గ్రామంలో బుధవారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యాస లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని స్థానిక సంస్థల ఎన్నికల విజయానికి కృషి చేయాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన తుర్కల రేపాక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖఅధ్యక్షులుగా బండ వెంకటేష్,ఉపాధ్యక్షులుగా పిల్లలమర్రి జానయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎనూతల భాస్కర్, సహాయ కార్యదర్శిగా దేవరకొండ భాస్కర్, కోశాధికారిగా సిరిపురం పరుశరాములు,కార్యవర్గ సభ్యులుగా ఎనూతల యాదగిరి,బండ శ్రీను,పిక్క మల్లయ్య, ఎనూతల రాములు, సిరిపురం యాకుబ్. నూతన కమిటీ అధ్యక్షులు బండ వెంకటేష్ మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి స్థానిక ఎన్నికల విజయానికి పాటుపడతామని మాపై నమ్మకాన్ని నిలబెట్టుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, తాజామాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా, ప్యాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి,నాయకులు కట్టేకోల హన్మంతు గౌడ్,మామిడి మోహన్ రెడ్డి,ఎద్దు వెంకటేశ్వర్లు,పోతగాని మల్లేశం,దొంతరబోయిన భాస్కర్, ఎనూతల భాస్కర్, కట్కూరి పద్మా రెడ్డి,గడ్డమీది కృష్ణ గౌడ్, జీగరి శ్రీహరి,గూడూరు వెంకట్ రెడ్డి,బండ శ్రీనివాస్,జీగరి అనిల్, ఎండి జాహంగీర్,తదితరులు పాల్గొన్నారు.

# మోటకొండూర్‌లో చాకలి ఐలమ్మ వర్ధంతి

- ఘనంగా నివాళులు అర్పించిన నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 10:** యాదాద్రి మోటకొండూర్ మండలంలో బుధవారం రోజున సాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం,తేరాల మాజీ ఉపసర్పంచ్ బొంగు పుల్లయ్య,మోటకొండూర్ మండలం మాజీ విద్యాకమీటి చైర్మన్ వంగపల్లి మల్లేష్,బంద ప్రసాద్,చొప్పరి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 10:** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం రోజు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కలెక్టర్ ఎం హనుమంతరావు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన గోదాం పనులను పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్పరసన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 10:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు వ్యవసాయ మార్కెట్ యార్డులో జరుగుతున్న నూతన గోదాము పనులను అధికారుల సమక్షంలో పరిశీలిస్తున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి. ఇట్టి పనులను నాన్యాతా ప్రమాణలను పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టరికి సూచించటం జరిగింది. ఈకార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# చీర్ల లింగమ్మ దశదినకర్మకు హాజరైన రాష్ట్ర మహిళా కార్పోరేషన్ చైర్పరసన్ బండ్రు శోభారాణీ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 10:**యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం మాజీ జడ్పీటీసీ చీర్ల రాజేశ్వర్ యాదవ్ తల్లి చీర్ల లింగమ్మ దశదినకర్మ కార్యక్రమానికి హాజరై ఆమె చిత్ర పటానికి ఘన నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన రాష్ట్ర మహిళా కార్పొరేషన్ ఛైర్పర్సన్ బండ్రు శోభారాణి .వారి వెంటా మండల కాంగ్రెసు నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 10:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించడం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్,జిల్లా కోశాధికారి గుజ్జా సోమనర్సయ్య గుప్తా, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి బండారు సత్యనారాయణ ,కిసాన్ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు అంజయ్య,మండల ఉపాధ్యక్షులు సాయిరెడ్డి చంద్రారెడ్డి, భూత్ అధ్యక్షులు లోడీ వెంకటయ్య, నరసింహ పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నివాళులు

**చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రజక భవనం ప్రారంభం**

**రజక భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**






**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 10:** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం, హైదర్‌గూడలోని ఐలమ్మ విగ్రహానికి రాజేంద్రనగర్ శాసనసభ్యులు శ్రీ ప్రకాష్ గౌడ్, షాద్‌నగర్ శాసనసభ్యులు శ్రీ వీర్లపల్లి శంకర్ తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనియాడారు. రాజేంద్రనగర్ మున్సిపల్ నిధులతో నిర్మించిన నూతన రజక భవనాన్ని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, షాద్‌నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. స్థానిక నాయకులు, రజక సంఘం సభ్యులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అత్యవసర వైద్యం కోసం 2.5 లక్షల ఎల్ఓసి అందచేత

**- లబ్దిదారునికి అందజేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 10:** షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలం మామిడిపల్లి గ్రామానికి మహమ్మద్ గౌస్ పాషా కిడ్నీల వ్యాదితో బాధపడుతూ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని ఆర్థిక సహాయం కోరగా,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధికి అప్లై చేయగా,వారి సిఫారసు ద్వారా వారికి మెరుగైన చికిత్స కోసం నిమ్మిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వచ్చిన రూ.2,50,000/-విలువ గల ఎల్ఓసి ని లబ్ధిదారుని కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లికట్ట కాంటెస్టెడ్ ఎంపిటిసి శేరి శ్రీనివాస్ రెడ్డి,మామిడిపల్లి మాజీ ఉపసర్పంచ్ సత్యనారాయణ,బీఆర్ఎస్ నాయకులు రమేష్ గౌడ్, బషీర్, సుధీర్, నర్సింహా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సాక్షి జర్నలిస్ట్ రఘునందన్‌ను శస్త్ర చికిత్స అనంతరం పరామర్శించిన టిడబ్ల్యుజెఎఫ్ నాయకులు

**త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పిన సీనియర్ జర్నలిస్టు ఖాజా పాషా (కెపి)**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 10:** ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నకేశంపేట మండలం సాక్షి జర్నలిస్టు రఘునందన్ ను షాద్నగర్ నియోజకవర్గ తెలంగాణ వర్కింగ్ ఫెడరేషన్ నాయకులు ఖాజాపాషా (కేపి), షాద్ నగర్ డివిజన్ అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, జర్నలిస్టులు కస్తూరి రంగనాథ్, నరసింహ రెడ్డి తదితరులు పరామర్శించారు. రోడ్డు ప్రయాణాల్లో భద్రత నియమాలను పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# షాద్ నగర్ చౌరస్తా వద్ద ఏబీవీపీ విద్యార్థి సంఘాలు నిరసన

**ఫీజు రియంబర్స్, స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి.**

**విద్యార్థులు "స్కాలర్‌షిప్ ప్రభుత్వం ఇచ్చే బిక్ష కాదు... విద్యార్థుల హక్కు"**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 10:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పెండింగ్లో ఉన్న 8500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలని చెప్పి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా శంషాబాద్ విభాగ కన్వీనర్ కళ్లెం సూర్య ప్రకాష్ రావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 8500 కోట్ల ఫీజురియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేస్తామని గొప్పలు చెప్పి గద్దె నెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 21 నెలలు గడుస్తున్నా కనీసం రాష్ట్రం లో విద్యాశాఖకు విద్యాశాఖ మంత్రి నియమించకుండా విద్యాశాఖను స్వయంగా



నేనే చూస్తున్నాను అని గొప్పలు చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి నీకు SC, ST, BC మధ్యతరగతి విద్యార్థులు కనబడడం లేదా, గత 5సంవత్స రాలుగా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాకపోవడంతో వేలాది మంది పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత చదువులు చదవలేక కళాశాలలో ఫీజులు కట్టలేక అనేకమంది పేద మధ్య తరగతి విద్యార్థులు విద్యకు దూరమవుతున్నటువంటి దుస్థితి, చదువు పూర్తి అయినటువంటి విద్యార్థులు రియంబర్స్మెంట్ రాక ఫీజులు కట్టలేక కనీసం చదివిన సర్టిఫికెట్లు తీసుకోకుండా విద్యార్థులు అరాకోరా పనులు చేసుకుంటున్న దుస్థితి ఈ రాష్ట్రంలో నెలకొన్నది మరోపక్క 21 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్, కేజీవీబీలు, గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలలో నిత్యం ఫుడ్ పాయిజన్ ఘటనలతో ఇప్పటికే 106 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయిన దౌర్భాగ్యమైన పరిస్థితులు, విద్యార్థుల ప్రాణాలు పోతున్న లెక్కచేయని చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వ సిఎం రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని లేదా పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేసి ప్రభుత్వ వైఫల్యం వల్ల సంక్షేమ హాస్టల్లో చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేసి విద్యావ్యవస్థను పూర్తిగా పటిష్టంగా రూపుదిద్దాలని డిమాండ్ చేశారు... లేనియెడల రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఎక్కడికక్కడ కాంగ్రెస్ మంత్రులను ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ జిల్లా కన్వీనర్ తెలగమల్ల చందు , హైదరాబాద్ మహానగర సంయుక్త కార్యదర్శి దార పవన్ కళ్యాణ్ , షాద్ నగర కార్యదర్శి నవీన్ నాయక్, నవీన్, కోమల్, వినయ్, సాయి ,జశ్వంత్, రాంచరణ్ ,రమేష్, పాండు, భరత్ మరియు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నందనంలో తాటి ఈత ఉత్పత్తుల శిక్షణ కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలి

**కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 10:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం నందనం గ్రామంలో గతంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో జిల్లాలోని గీత కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో తాటి ఈత ఉత్పత్తుల శిక్షణ కేంద్రాన్ని పేట్టాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించి శంకుస్థాపన చేసిన శిక్షణ కేంద్రంను వెంటనే ప్రారంభించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కల్లుగీత కార్మిక సంఘం తరఫున కోరుతున్నామని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు అన్నారు. భువనగిరి పట్టణంలోని స్థానిక వైయస్సార్ ఫంక్షన్ హాల్లో బుధవారం రోజున కల్లు గీత కార్మిక సంఘం భువనగిరి మండల 10వ మహాసభ సంఘం మండల అధ్యక్షులు పాండాల మైసయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని జయరాములు మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలు గడిచిన ప్రభుత్వాలు మారుతున్న కల్లుగీత కార్మిక సంఘం గీత కార్మికుల ఆందోళనల ఫలితంగా ఇటీవల దిగిపోయిన టిఆర్ఎస్ ప్రభుత్వం శిక్షణ కేంద్రానికి ఎనిమిది కోట్ల రూపాయలు కేటాయించి భవన నిర్మాణలు యంత్రాలు అన్ని సమకూర్చడం జరిగింది. కానీ చిన్న చిన్న పనులను పూర్తి చేసి దానిని వెంటనే ప్రారంభించాల్సిన



ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలకు దగ్గర వచ్చిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కల్లుగీత కార్మికుల ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తుందని ఇప్పటికైనా భువనగిరి జిల్లాలో గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న గీత కార్మిక కుటుంబాలు పెద్ద సంఖ్యలో ఉన్నాయని వారి కుటుంబాల ఉపాధి అవకాశాల కోసం తక్షణమే తాటి ఉత్పత్తుల శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి ఈ ప్రాంతపు గీత కార్మికుల ప్రయోజనాలు కాపాడాలని కోరారు. ఈ మహాసభలో పాల్గొన్న సంఘం జిల్లా అధ్యక్షులు రాగీర్ కృష్ణయ్య మాట్లాడుతూ జిల్లాలో వృత్తిపై ఆధారపడినవారు అధికారిక లెక్కల ప్రకారం 15000 మంది గీత కార్మికులు ఉన్నారని ఈ జిల్లాలో వృత్తిలో ప్రమాదాలు పెద్ద సంఖ్యలో జరుగుతున్నాయని గడిచిన సంవత్సరం ప్రమాదవశాత్తు తాటిచెట్లపై నుండి కిందపడి గాయపడి మరణించిన వారి సంఖ్య 100కు పైగా ఉన్నదని ప్రభుత్వాలు గీత కార్మికుల ప్రమాదాలను వృత్తిలో తగ్గించడం కోసం ఇస్తామన్న కాటమయ్య రక్షణ కవచంలను ఇప్పటివరకు 600 మందికి మాత్రమే ఇచ్చారని మిగతా 14 వేల పైగా ఉన్న గీత కార్మికులకు ప్రభుత్వం తక్షణమే అందించాలని కోరారు. అదేవిధంగా గీత కార్మికులకు ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలో భాగంగా గీత కార్మికులకు ఎక్స్ గ్రేషియా 10 లక్షల రూపాయలకు పెంచాలని జిల్లాలో పెండింగ్లో ఉన్న 100 మంది గీత కార్మికులకు రావలసిన ఎక్స్ గ్రేషియాకు రెండు కోట్ల 80 లక్షల రూపాయల నిధులు కేటాయించి బాధిత కుటుంబాలకు అందించాలని గీత కార్మికుల పెన్షన్ 4000 రూపాయలు ఇవ్వాలని ప్రతి కుటుంబానికి రెండు లక్షల రూపాయల సబ్సిడీ రుణాలు అందించాలని ప్రతి కార్మికుడికి మోటార్ సైకిల్ ఉచితంగా ఇవ్వాలని ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి కేటాయించాలని కోరారు. యిట్టి మహాసభలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర సలహాదారు మాటూరి బాలరాజు, రాష్ట్ర సహాయ కార్యదర్శి బూడిద గోపి,జిల్లా సహాయ కార్యదర్శి దుపటి వెంకటేష్, సంఘం జిల్లా నాయకులు మట్ట బాలరాజు, కొండ అశోక్, రంగా కొండల్, గడ్డమీది సోములు, గోదా సాయిలు, మచ్చ భాస్కర్, గడ్డమీద చంద్రం, రాంపల్లి సోములు, దంతూరి వెంకటేష్, మచ్చ బాలకృష్ణ,బోయిని నరసింహ, భువనగిరి వెంకటేష్, ఋషి గంపల చంద్రమౌళి, రాగుల వెంకటేష్ ,గంధమల్ల భాస్కర్, రాంపల్లి వెంకటేష్,ఎడ్ల రాంబాబు, మచ్చ బిక్షపతి, నల్లమాస శివరాజు, నల్లమాస కిష్టయ్య, నరసింహ, వరాద్ది బాలరాజు, రంగస్వామి అంతరి దానయ్య నల్లమాస ఇస్తారి, బింగి పాండు, కళ్లెం భూపాల్ ,జంగయ్య, సురవి చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో భాద్రపద మాసం సంకష్టహర చతుర్థి పూజ వేడుకలు

- ముఖ్య అతిథిగా షాద్ నగర్ పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్
- ఈరోజు అన్నదాత ఖండేల్వాల్ జగదీశ్ శర్మ



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 10:** భాద్రపద మాసం సంకష్ట హర చతుర్థి పూజలు వినాయక గంజ్ గణపతి దేవాలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. శివయ్యకు ప్రత్యేక పూజ అర్చన, అభిషేకం నిర్వహించారు. ఈరోజు అన్నదాత ఖండేల్వాల్ జగదీష్ శర్మ. ఈ కార్యక్రమంలో సాయి మిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మల సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు కత్తి శేకరప్ప స్రవంతి దంపతులు, బిఆర్ఎస్ నాయకుడు ఏ అభిలాష్, అమరలింగే శ్వర ప్రవీణ్, అంతటి కోటి లింగం గౌడ్, శేరి శ్రీనివాస్ రెడ్డి, పోలే రాజేశ్వర్, బిక్కు మల్ల శ్రీనివాస్, సుప్ప నర్సింలు,గోపాల్, శ్రీధర్, సుదీప్ జాదవ్ దంపతులు, శేఖర్ రెడ్డి రాధా దంపతులు, నందు దంపతులు, శ్రావణ్ సాయి,ఆలయ ట్రస్ట్ సభ్యులు శంకర్ లాల్ లాహెూటి, తాడిశెట్టి ప్రకాష్, గోవింద్, మహావీర్, రాజేష్ మాలాని, ఆలయ పూజారి పండిట్ రాజన్ శాస్త్రి,విష్ణు శాస్త్రి, మహిళలు పాల్గొన్నారు.



# బడుగు వర్గాల బలమైన శక్తి చాకలి ఐలమ్మ: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

- ఘనంగా ఐలమ్మకు వర్ధంతి నివాళి..
- పాల్గొన్న కాంగ్రెస్ నేతలు, ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులు



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 10:** బతుకు వర్గాల బలమైన శక్తిగా, పోరాట యోధురాలుగా చాకలి ఐలమ్మ చరిత్ర చిరస్మరణీయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు గల చాకలి ఐలమ్మ విగ్రహానికి ఆమె వర్ధంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సాహసం, సేవా తత్వం, మానవీయతకు ఐలమ్మ తమ సాహసాల ద్వారా ఉదాహరణగా నిలిచారని ప్రశంసించారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన ప్రజలకు సామాజిక న్యాయం దొరకడం లేదని, చాకలి ఐలమ్మ లాంటి నిస్వార్థ నాయకులను ఆదర్శంగా తీసుకొని సామాజిక న్యాయం వైపు ప్రభుత్వాలు అడుగులు వేయాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వం చాకలి ఐలమ్మను తమ ప్రచార కోసం వాడుకుంది తప్ప ఆమె ఆదర్శాలను అనుసరించలేదని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఆమె మార్గంలో ఆదర్శవంతంగా ముందుకు నడిచేందుకు అంకితభావంతో ప్రయత్నిస్తుందన్నారు. మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరును పెట్టడమే ఇందుకు ఉదాహరణ అని పేర్కొన్నారు. రూ.550 కోట్లతో ఆ విశ్వవిద్యాలయాన్ని అత్యాధునికంగా తయారు చేస్తున్నారని తెలిపారు. చాకలి ఐలమ్మ అంటే కేవలం రజక కుటుంబానికి చెందిన మహిళ కాదని, భారతావని ఆణిముత్యమని, అన్ని కులాలకు, మతాలకు దైవమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన నిర్వాహకులను ఆయన అభినందించారు. రజక సంఘం చైర్మన్ రామ్ చందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ ,పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య,అగ్గనూరు బస్వం, ఆగిర్యాల కృష్ణారెడ్డి, గిరిజన విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ పి. రఘు నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, కాంగ్రెస్ ఓబీసీ సెల్ తాలూకా అధ్యక్షుడు జాకారం చంద్రశేఖర్, చలివేంద్రం పల్లి రాజు, ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జాంగారి రవి, మధురాపూర్ శ్రీనివాస్, ఆవుల శివ, పెంటయ్య, బోయ రామచంద్రయ్య, గడ్డం శ్రీనివాస్, బాలగంగాధర్, సింగారం సుదర్శన్, మహేందర్, సత్యనారాయణ, అంబటి రాజు, రాజు, రజక సంఘం నేతలు లింగారెడ్డిగూడెం అశోక్, శేఖర్, పెంటయ్య, తీగాపూర్ ఆంజనేయులు, చించోడు అనంతం, శేఖర్, నర్సింలు, జేఏసీ నేతలు జనార్ధన్, కరుణాకర్, రవీంద్రనాథ్, రాము, నర్సింలు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించండి

- ఐ సడక్ మేనేజర్ ఇబ్రహీంకు వినతి పత్రం
- వినతి పత్రం అందజేసిన కడియాల కుంట తండా గ్రామ పెద్దలు



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 10:** రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండలంలోని కడియాల కుంట తండా గ్రామపంచాయతీ కీ అభివృద్ధిలో సహకరించాలని జిఎంఆర్ టోల్ ప్లాజా మేనేజర్ ఇబ్రహీం కు వినతి పత్రం అందించడం జరిగింది. గ్రామపంచాయతీలో అత్యవసర మైన కంప్యూటర్ మరియు ప్రింటర్ ను ఏర్పాటు చేయాలని చిన్న అవసరాలు ఉన్న షాద్ నగర్ వెళ్లడం జరుగుతుందని కావున కంప్యూటర్ మరియు ప్రింటర్ ఏర్పాటు చెయ్యాలని దీంతో గ్రామపంచాయతీ సిబ్బందితో పాటు తండా ప్రజలకు కూడా ఎంతో ఉపయోగపడుతుందని అదేవిధంగా హైమోస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని మరియు గ్రామపంచాయతీ ప్రజల భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఐ సడక్ మేనేజర్ ఇబ్రహీం కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కడియాల కుంట తండా మాజీ సర్పంచ్ బుజ్జి రాజు నాయక్, తావ్సింగ్, శంకర్, రెడ్యా, సేవ్య,రవి, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# రీజినల్ రింగ్ రోడ్డు మార్కింగ్ మార్చాలి

- అయ్యవారిపల్లి చించోడు గ్రామస్తులు ఫరూక్ నగర్ తాసిల్దార్‌కు పత్రం అందజేత
- సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 10:** తమ గ్రామంలోని వ్యవసాయ పొలాల మీదుగా నిర్మించతల పెట్టిన రీజినల్ రింగ్ రోడ్డు మార్కింగ్ ను మార్చాలని కోరుతూ ఫరూక్నగర్ తహసీల్దార్ కు మండల పరిధిలోని చించోడు అయ్యవారిపల్లి గ్రామ స్తులు బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారికి సిపిఎం పార్టీ షాద్నగర్ కమిటీ తరపున సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి ఎన్ రాజు కార్యదర్శివర్గ సభ్యులు శ్రీను నాయక్ క్ మాట్లాడుతూ మరియు రైతులు మాట్లాడుతూ గతంలో 472 సర్వే నంబర్లు సర్వే జరిగింది పాత పద్ధతి ప్రకారం అయితే ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఉండదు అదికాకుండా ప్రస్తుతం కొత్తగా సర్వే నంబర్ 486. నుంచి. 499. వరకు మరియు 504..689 వరకు తమ గ్రామాల మీదుగా రీజినల్ రింగ్ రోడ్డు వేస్తామని ప్రకటించారని, కానీ నేడు వ్యవసాయ పొలాల మీదుగా రహ దారి నిర్మాణం చేపట్టాలని సర్వే నంబర్లను ఎంపిక చేయడం సరికాదన్నారు. గ్రామంలో మొత్తం చిన్న సన్నకారు రైతులే ఉన్నారని, 300 మంది రైతులు రోడ్డున పడే అవకాశం ఉంది కాబట్టి ఇట్టి మార్ఫింగ్ పాత పద్ధతి ప్రకారం చేసి రైతులకు అన్యాయం జరగకుండా చేయాలి 300 ఎకరాల భూమి రీజినల్ రింగ్ రోడ్ ద్వారా రైతులు కోల్పోతున్నారు ఎకరాల భూమిని విత్తనాలు ద్వారా రైతులు భూమిని ఒకరికి ఒక ఎకరం భూమి కూడా లేదని, అలాంటప్పుడు తమ గ్రామం మీదుగా రహదారిని ఎలా వేస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెంటనే మార్పు చేయాలని కోరారు. తమ సమస్యలను వెంటనే ఉన్నత అధికారులు దృష్టికి తీసుకొని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఈ చిన్న రైతులకు అన్యాయం జరిగితే ఊరుకోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి . వెంకటయ్య. చంద్రకాంత్. రజనీకాంత్. ఎం సత్యం. పి సాయన్న. పూజారి సత్తయ్య మమత. .భీమారం లక్ష్మయ్య. నగేష్. శ్రీధర్ నాయక్. సూర్య నాయక్. భాస్కర్ నాయక్. తదితరులు పనులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ స్ఫూర్తితో రాష్ట్ర అరాచక పాలనను తరిమికొడదాం: బీజేపీ నేతలు

**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 10:** షాద్‌నగర్ పట్టణంలోని ఏ బి కంప్లెక్స్‌లో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బీజేపీ యువనాయకులు ప్రశాంత్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కురుమయ్య, టౌన్ కార్యదర్శి రాజేష్ నాయక్ పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాటంలో భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరీ నిర్మూలన కోసం నిజాం, రజాకారులు, జమీందారులు, దొరలపై నడుం బిగించి పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని గుర్తు చేశారు. రాష్ట్రంలోని ప్రతి మహిళా ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ప్రస్తుతం కొనసాగుతున్న అరాచక పాలనకు వ్యతిరేకంగా నిలబడి, బీజేపీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, మల్లేష్, అంజి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# నూతన ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని




**తొలి అక్షరం/హన్మకొండ సెప్టెంబర్ 10:** హనుమకొండలోని ములుగు రోడ్డులో రెనోవో బన్ను హాస్పిటల్ ను రెనోవ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ బుధవారం రోజు ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో పాటు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి, టి పి సి సి ప్రధాన కార్యదర్శి ఇ.వి శ్రీనివాస్ రావు, డాక్టర్ గోదా, లెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఫౌండర్ మరియు సీ.ఈ.వో శ్రీధర్ పెద్దిరెడ్డి కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ రెనోవ బన్ను ఆస్పటల్స్ ద్వారా తెలంగాణలో రెండవ అతిపెద్ద నగరమైన వరంగల్ ప్రాంతంలో సామాన్యులకు అత్యధిక సమగ్రమైన క్యాన్సర్ చికిత్స అందుబాటులోకి రావడం హనుమకొండ నియోజకవర్గం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించినందుకు రెనోవ బన్ను హాస్పిటల్ యాజమాన్యానికి అభినందనీయం అన్నారు. చికిత్సలో ఎంతో అనుభవం గడిచిన వైద్యులు మరియు యాజమాన్య సభ్యులు కలిసి కొత్తగా ప్రారంభించిన రెనోవ బన్ను హాస్పిటల్ రోగులకు అత్యాధునిక వైద్య సేవలు అందించడంలో ముందుంటుందని అన్నారు. రొమ్ము క్యాన్సర్ పైన అవగాహన కల్పించడం కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని అంతేకాకుండా ఆరోగ్యశ్రీ సేవల ద్వారా వరంగల్ పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని తెలిపారు. డాక్టర్ ఆలేటి రవీందర్ రెడ్డి, చీఫ్ సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ వినోద్ కుమార్ దుస్సా, సీనియర్ సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ వై. విష్ణువర్ధన్ రెడ్డి, చీఫ్ రేడియేషన్ ఆంకాల జిస్ట్ డాక్టర్ నిఖిల్ కుమార్, శివకుమార్, తరుణ్ రెడ్డి బాణాల, కిరణ్ బార్ల, డాక్టర్ జనార్ధన్, డాక్టర్ రంగనాథ్, డాక్టర్ రవీంద్రనాథ్ గరగ, డాక్టర్ ప్రియాంక తో పాటు పలువురు వైద్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎస్సీ, ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య చేతుల మీదుగా దళిత వీర అవార్డు అందుకున్న శ్రవణ్ కుమార్ గట్టు



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 10:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరులో సిపిఎం పార్టీ ఆఫీస్ లిజాషువావిజ్ఞాన కేంద్రంలిజరిగిన చుండూరు దళిత వీరుడు కొమ్మర్ల అనిల్ కుమార్ 34వ వర్ధంతి సందర్భంగా పల్లవి వీరుల మహోత్సవం లో భాగంగా రాష్ట్ర సదస్సు దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో రాష్ట్ర శాసన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని దళిత బహుజనటువంటి జాతీయ అధ్యక్షులు కొరివి వినయ్ కుమార్ అధ్యక్షత వహించగా జాతీయ ప్రధాన కార్యదర్శి మేళం భాగ్య రావు మరియు జాతీయ కార్యదర్శి పి శంకర్ సమన్వయకర్తలుగా వ్యవహరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ భావజాలం సామాజిక బాధ్యతతో దళిత బహుజన వర్గాల కోసం పనిచేస్తున్న పలువురికి దళిత వీర అవార్డులను ప్రధానం చేయగా యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం జనంపల్లి గ్రామానికి గ్రామానికి చెందిన గట్టు శ్రవణ్ కుమార్ కు గత 20 సంవత్సరాలుగా అంబేద్కర్ భావజాలంతో దళిత బహుజనుల కోసం చేస్తున్న కృషిని గుర్తించి దళిత వీర్ అవార్డును మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ నెంబర్ జిల్లా శంకర్, రాంబాబు నాయక్ వివిధ జిల్లాల ప్రతినిధులు నాయకులు తదితరులు హాజరయ్యారు

# పాలకుర్తిలో 56 మందికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి






**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) సెప్టెంబర్ 10:** పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం కల్యాణలక్ష్మి – షాదీ ముబారక్ పథకం కింద చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 56 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 56,06,496 విలువైన చెక్కులను పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. ప్రభుత్వం తీసుకువచ్చిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేద కుటుంబాల ఆర్థిక భారం తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరేలా కృషి చేస్తున్నాం. పేద కుటుంబాల కూతుళ్ల పెళ్లిళ్లకు ఆర్థిక అండగా ఈ పథకం మారింది. ప్రతి కుటుంబం ఆత్మగౌరవంతో జీవించేందుకు ఇది తోడ్పడుతోంది అని తెలిపారు. అలాగే, లబ్ధిదారులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల అభ్యున్నతే తమ ప్రధాన లక్ష్యమని, అభివృద్ధి – సంక్షేమ పథకాల అమలులో ఎల్లప్పుడూ ముందుండి కృషి చేస్తానని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, అధికారులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న కుటుంబాలు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.

# సంచార విముక్త జాతుల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 10:** హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన సంచార విముక్త జాతుల సమ్మేళనంలో షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. అత్యంత వెనకబడిన కులాలకు సైతం అన్ని వర్గాలతో సమ ప్రాధాన్యం కల్పించడానికి బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ఎంబీసీ కార్పొరేషన్ సంచార జాతుల విముక్తి దినోత్సవాన్ని రవీంద్రభారతిలో నిర్వహించింది. ఈ కార్యక్రమంలో మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ,పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ , బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్,ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపాటి జైపాల్, మాజీ ఐఏఎస్ చిరంజీవి, బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలమయాదేవి ,బీసీ సంక్షేమ శాఖ అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గుండాటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినం

**తొలి అక్షరం/కరీంనగర్ సెప్టెంబర్ 10:** కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గుండాటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన సందర్భంగా నగర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది, అదేవిధంగా ఆయనే ఇంకా ఉన్నత పదవులు పొందాలని నిండు నూరేళ్లు ఐశ్వర్యాలతో ఉండాలని దేవునితో ప్రార్థిస్తూ ఎల్లప్పుడూ ఇలాగే మా మధ్యలోను జన్మదిన వేడుకలు జరుపుకోవాలని దేవుని ప్రార్థిస్తూ మరొకసారి ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము అని అన్నారు,ఈ కార్యక్రమంలో మెహరాజ్, అబ్దుల్ బారి, బషీర్, అష్రాఫ్ షబానా మహమ్మద్, మొహమ్మద్ షబ్బీర్, మొహమ్మద్ నదీమ్, మసోమ్ ఖాన్, కిరణ్ రెడ్డి, ఖలీల్, అనిల్, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద ఉపాధ్యాయులకు రాష్ట్ర స్థాయి ఉత్తమ గురు పురస్కారాలు

**తొలి అక్షరం/గంగాధర, సెప్టెంబర్ 10:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజక వర్గం గంగాధర మండల కేంద్రంలోని వివేకానంద విద్యాలయంలో విద్యను బోధిస్తున్న 15 మంది ఉపాధ్యాయినీ ,ఉపాధ్యాయులు మండల, జిల్లా మరియు రాష్ట్ర స్థాయి ఉత్తమ గురు పురస్కారాలు జీ ఎస్పీ – ఇండియా గురూస్,స్టూడెంట్స్,పేరెంట్స్ ఎడ్యుకేషనల్ సొసైటి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు శ్రీ గంగారపు మల్లేశం,రాష్ట్ర అధ్యక్షులు శ్రీ చిలుక సుమన్,రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ తోకల బాలకృష్ణ,రాష్ట్ర కార్యదర్శి దాసరపు సంధ్య గార్ల చేతుల మీదిగా ఉత్తమ గురు పురస్కారాలు పొందారని వివేకానంద విద్యాలయం అధినేత పుర్రెం లక్ష్మా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధినేత పుర్రెం లక్ష్మా రెడ్డి,డైరెక్టర్ గుడి అనంతరెడ్డి,హెడ్ మాస్టర్ ఎన్.నర్సింగరావు ,హెడ్ మిస్ట్రీస్ ఉషా రాణి,జీ ఎస్పీ ఇండియా ఫౌండర్ ,నేషనల్ ప్రెసిడెంట్ శ్రీ గంగారపు మల్లేశం మరియు వారి బృందం,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,విద్యార్థిని ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లారీ ఓనర్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి ఖమ్రుద్దీన్ జన్మదిన వేడుకలు..



**తొలి అక్షరం/కరీంనగర్ సెప్టెంబర్ 10:** కరీంనగర్ పట్టణ లారీ ఓనర్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి ఖమ్రుద్దీన్ జన్మది న వేడుకలు లారీ అసోసియేషన్ యందు బ్రహ్మాండంగా జరుపు కోవడం జరిగింది, వారు ఆయుష్ ఆరోగ్యాలతో పాటు నిండు నూరేళ్లు భగవంతుని దయతో ఇంకా ఇలాంటి ఎన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆ యొక్క అల్లా హుతాలతో మా యొక్క ప్రార్థనలు తెలుపడం జరిగిందని తెలిపారు.

# తండ్రి అయిన వరుణ్ తేజ్...

## మగ బిడ్డకు జన్మనిచ్చిన లావణ్య..





మెగా కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది. ప్రముఖ నటుడు వరుణ్ తేజ్, ఆయన సతీమణి, నటి లావణ్య త్రిపాఠి తల్లిదండ్రులయ్యారు. హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆసుపత్రిలో లావణ్య ఓ పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. ఈ వార్త తెలియగానే మెగా అభిమానులు, సినీ ప్రముఖుల నుంచి సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.విషయం తెలిసిన వెంటనే మెగాస్టార్ చిరంజీవి తన కొత్త చిత్రం 'మన శంకరవరప్రసాద్‌గారు' షూటింగ్ నుంచి నేరుగా ఆసుపత్రికి చేరుకున్నారు. అక్కడ వరుణ్ తేజ్, లావణ్యలను కలిసి తన అభినందనలు, ఆశీస్సులు అందజేశారు. కుటుంబంలోకి కొత్త సభ్యుడి రాక పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేసినట్లు సమాచారం. ప్రస్తుతం తల్లీబిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి.వరుణ్, లావణ్యల ప్రేమ వివాహం గతేడాది జరిగిన విషయం తెలిసిందే. ఇప్పుడు తమ కుటుంబంలోకి చిన్నారి అడుగుపెట్టడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఈ శుభవార్తతో కొణిదెల కుటుంబంలో పండుగ వాతావరణం నెలకొంది.

# నిర్మాతగా శర్వానంద్ కొత్త ఇన్నింగ్స్..

## 'ఓమీ' ప్రొడక్షన్ హౌస్ ప్రారంభం!

టాలీవుడ్‌లో ఫ్యామిలీ హీరోగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు శర్వానంద్ ఇప్పుడు నిర్మాతగా సరికొత్త ప్రయాణాన్ని ఆరంభించారు. ఆయన 'ఓమీ' పేరుతో ఒక నిర్మాణ సంస్థను స్థాపించారు. ఈ సంస్థను మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శర్వానంద్ తన భవిష్యత్ ప్రణాళికలను మీడియాకు వివరించారు.'ఓమీ' అనేది కేవలం ఒక బ్రాండ్ మాత్రమే కాదని, భవిష్యత్ తరాల కోసం ఒక దార్శనికతతో దీనిని ప్రారంభిస్తున్నట్లు శర్వానంద్ తెలిపారు. నిబద్ధత, మంచి సంకల్పం, బాధ్యతలతో కూడిన ఒక కొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ సంస్థ ద్వారా సృజనాత్మకత, ఐక్యత, సుస్థిరత వంటి విలువలకు ప్రాధాన్యతనిస్తూ 100 శాతం సహజమైన కథలను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.ఇప్పటివరకు వెండితెరపై చెప్పని కథలను తన నిర్మాణ సంస్థ ద్వారా చెప్పేందుకు ప్రయత్నిస్తానని శర్వానంద్ పేర్కొన్నారు. నటీనటులు, సృజనాత్మక నిపుణులను ఏకతాటిపైకి తీసుకొచ్చే వేదికగా 'ఓమీ' నిలుస్తుందని ఆయన అభివర్ణించారు. కేవలం సినిమాలు నిర్మించడమే కాకుండా, ఆరోగ్యం, ప్రకృతితో మమేకమయ్యే జీవనశైలిని ప్రోత్సహించడం కూడా తమ సంస్థ ఉద్దేశమని ఆయన వెల్లడించారు. ఈ కొత్త పయనంతో చిత్ర పరిశ్రమలో తనదైన ముద్ర వేసేందుకు శర్వానంద్ సిద్ధమయ్యారు.




# పొట్టి డ్రెస్సులో అనన్య లుక్..

## గ్లామర్‌కి కొత్త డెఫినిషన్

టాలీవుడ్‌లో తన సింపుల్ అండ్ న్యాచురల్ యాక్టింగ్‌తో గుర్తింపు తెచ్చుకున్న అనన్య నాగళ్ల, ఇప్పుడు సోషల్ మీడియాలో తన ఫ్యాషన్ స్టైల్‌తోనూ కుర్రాళ్ళ దృష్టిని ఆకర్షిస్తోంది. తాజాగా ఆమె షేర్ చేసిన ఫొటోలు దీనికి నిదర్శనం. మెటాలిక్ సిల్వర్ డ్రెస్‌లో స్పార్క్‌లా మెరిసిపోయిన అనన్య, పవర్ మోడ్‌లో ఉన్నట్లు చెప్పుకుంటూ ఈ ఫోటోషూట్‌ను పంచుకుంది. క్యాజువల్ గానే కాకుండా స్టైలిష్ గా కనిపించే ఈ లుక్‌లో ఆమె కాన్ఫిడెన్స్ స్పష్టంగా కనిపించింది. రెడ్ లగ్జరీ కార్‌తో చేసిన ఫోటోషూట్, గ్లామర్‌ని కొత్త స్థాయికి తీసుకెళ్లింది. డ్రెస్ కాంబినేషన్, మేకప్, హెయిర్ స్టైల్ అన్నీ కలిపి అనన్య వ్యక్తిత్వాన్ని హైలైట్ చేశాయి. ఈ లుక్‌ను చూసిన అభిమానులు సోషల్ మీడియాలో మంచి రియాక్షన్స్ ఇస్తూ, "గ్లామరస్, క్లాసీ" అంటూ కామెంట్లు చేస్తున్నారు. అనన్య నాగళ్ల కెరీర్ విషయానికి వస్తే, ఆమె "మల్లేశం" సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టి నటనలో ప్రత్యేక గుర్తింపు సంపాదించింది. ఆ తర్వాత "వకీల్ సాబ్"లో పవన్ కళ్యాణ్ పక్కన కనిపించి అందరి దృష్టిని ఆకర్షించింది. సాధారణమైన పాత్రలనుంచి సీరియస్ రోల్స్ వరకు చేస్తూ తనలోని వైవిధ్యాన్ని చూపించడంలో ఆమె విజయవంతమైంది. ఇక ఇటీవల అనన్య కొన్ని వెబ్ ప్రాజెక్టులు, సినిమాలతో బిజీగా గడుపుతోంది. తనకంటూ ప్రత్యేకమైన అభిమాన వర్గాన్ని కూడా సొంతం చేసుకుంది. యాక్టింగ్ మాత్రమే కాకుండా, ఫ్యాషన్ ఫీల్డ్‌లోనూ తనదైన గుర్తింపును తెచ్చుకోవాలని ప్రయత్నిస్తోంది. అందుకే తరచూ ఇలాంటి కొత్త లుక్స్‌తో సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటోంది.





# నయనతారకు నోటీసులు పంపిన మద్రాస్ హైకోర్టు



ప్రముఖ సినీ నటి, లేడీ సూపర్‌స్టార్‌గా పేరు పొందిన నయనతార న్యాయపరమైన చిక్కుల్లో పడ్డారు. ఆమె జీవితం ఆధారంగా ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైన 'నయనతార: బియాండ్ ది ఫెయిరీటేల్' అనే డాక్యుమెంటరీ తాజా వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. ఈ డాక్యుమెంటరీలో తమ సినిమాలకు చెందిన క్లిప్పులను అనుమతి లేకుండా ఉపయోగించుకున్నారని ఇద్దరు నిర్మాతలు కోర్టును ఆశ్రయించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.వివరాల్లోకి వెళితే, ఈ డాక్యుమెంటరీలో 'చంద్రముఖి' సినిమాకు సంబంధించిన కొన్ని క్లిప్పులను, 'నాన్ రౌడీ ధాన్' చిత్రానికి చెందిన తెర వెనుక ఫుటేజీని తమ అనుమతి లేకుండా ఉపయోగించుకున్నారని ఆయా చిత్రాల నిర్మాతలు ఆరోపిస్తున్నారు. ఇది కాపీరైట్ నిబంధనలను ఉల్లంఘించడమేనని వారు పేర్కొన్నారు.దీంతో 'చంద్రముఖి' నిర్మాత ఏపీ ఇంటర్నేషనల్, 'నాన్ రౌడీ ధాన్' నిర్మాత అయిన నటుడు ధనుష్‌కు చెందిన నిర్మాణ సంస్థ కలిసి మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. బుధవారం ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం, నయనతారతో పాటు ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్‌కు కూడా నోటీసులు జారీ చేసింది. ఈ వివాదంపై అక్టోబర్ 6వ తేదీలోగా తమ వివరణ సమర్పించాలని ఆదేశించింది.న్యాయస్థానం ఆదేశాలతో ఈ వ్యవహారం కోలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. ఈ నోటీసులపై నయనతార, నెట్‌ఫ్లిక్స్ ఏ విధంగా స్పందిస్తాయో వేచి చూడాలి.



# ఓజీ స్పెషల్ : 33 అవతార్‌లో పవన్ కళ్యాణ్..!

విడుదలకు మరో రెండు వారాల సమయం మాత్రమే ఉన్న నేపథ్యంలో థియేటర్ల వద్ద హడావిడి మొదలు అయింది. ఈ సినిమా విడుదల సందర్భంగా పవన్ ఫ్యాన్స్ భారీ కటౌట్స్ను ప్లాన్ చేస్తున్నారు. ప్రతి హీరో ఫ్యాన్స్, నిర్మాతలు కటౌట్స్‌ను ఏర్పాటు చేయడం మనం చూస్తూ ఉంటాం. కానీ ఓజీ సినిమా థియేటర్ వద్ద ఉండబోతున్న కటౌట్‌లు చాలా స్పెషల్ అంటూ పవన్ ఫ్యాన్స్ బల్ల గుద్ది మరీ బరాబర్ చెబుతున్నారు. కూకట్‌పల్లిలో భారీ కటౌట్‌ల ఏర్పాటు హైదరాబాద్ కూకట్‌పల్లి విశ్వనాథ్ థియేటర్ వద్ద ఏకంగా 33 కటౌట్‌లను పవన్ కళ్యాణ్ అభిమానులు ఏర్పాటు చేయబోతున్నారు. పవన్ కళ్యాణ్ ఇప్పటి వరకు అన్ని సినిమాల్లో నటించలేదు. కానీ కొన్ని పొలిటికల్ కటౌట్‌లు, కొన్ని గెస్ట్ రోల్స్ పోషించిన కటౌట్‌లను ఏర్పాటు చేయబోతున్నారు. ఇప్పటి వరకు పవన్ నటించిన ప్రతి సినిమా నుంచి ఒక కటౌట్‌ను ఏర్పాటు చేయబోతున్నారు. జనసేనానిగా ఒక కటౌట్, ఉప ముఖ్యమంత్రిగా ఒక కటౌట్ ఇలా మొత్తంగా పవన్ కళ్యాణ్‌కి సంబంధించిన 33 కటౌట్‌లను ఏర్పాటు చేయడం ద్వారా పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అరుదైన రికార్డ్‌ను సొంతం చేసుకోబోతున్నారు. ఒక్క హీరోకు 33 కటౌట్‌లను ఇప్పటి వరకు ఏ ఒక్క హీరోకు లేదా హీరోయిన్‌కి అభిమానులు పెట్టలేదు. కనుక పవన్ ఓజీ సినిమా విడుదల సందర్భంగా ఫ్యాన్స్ పెట్టబోతున్న కటౌట్‌లు రికార్డ్‌ను నమోదు చేయబోతున్నారు.

# 3డీ యానిమేషన్ మూవీ 'వాయుపుత్ర'..

ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన 3డీ యానిమేషన్ చిత్రం మహావతార్ నరసింహ ఎలాంటి హిట్ అయిందో అందరికీ తెలిసిందే. కేవలం రూ.40 కోట్ల బడ్జెట్ తో రూపొందిన ఆ సినిమా.. ఇప్పటి వరకు రూ.300 కోట్లకు పైగా కలెక్షన్స్ సొంతం చేసుకుని సత్తా చాటుతోంది. ఎలాంటి అంచనాలు లేకుండా రిలీజ్ అయ్యి.. ఇప్పుడు అనేక రికార్డులు కొల్లగొడుతోంది. అయితే కన్నడ సినీ ఇండస్ట్రీ నిర్మించిన ఆ సినిమా పాన్ ఇండియా రేంజ్ లో అదరగొడుతోంది. ఇప్పుడు టాలీవుడ్ లో కూడా యానిమేషన్ చిత్రాల సందడి మొదలైంది. ప్రముఖ సితార ఎంటర్టైన్మెంట్స్ సంస్థ 3డీ యానిమేషన్ వాయుపుత్ర సినిమా నిర్మిస్తున్నట్లు ప్రకటించింది. ఫస్ట్ లుక్ పోస్టర్, రిలీజ్ మంత్ ను కూడా అనౌన్స్ చేసింది. %ూశ్రీంశీ =ఋఎ% – మెగా గుడ్ న్యూస్ చెప్పిన వరుణ్ తేజ్ సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై నాగవంశీ నిర్మిస్తున్న ఆ సినిమాను చందు మొండేటి తెరకెక్కిస్తున్నారు. డివోషనల్ జోనర్ లో కార్తికేయ మూవీతో మంచి హిట్ అందుకున్న ఆయన ఇప్పుడు వాయుపుత్ర మూవీ చేస్తుండడం విశేషం. 2026 దసరా సందర్భంగా తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో పాన్ ఇండియా రేంజ్ లో రిలీజ్ కానుంది చిత్రం. అయితే వాయుపుత్ర అనౌన్స్మెంట్ పోస్టర్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారి.. ఓ రేంజ్ లో అందరినీ ఆకట్టుకుంటోంది. హనుమంతుడు కొండపై నిలబడి, దహనమవుతున్న లంకను చూస్తున్న పవర్ ఫుల్ పోస్టర్.. సినిమా ద్వారా మేకర్స్ అందించాలనుకుంటున్న ఇతిహాస స్థాయి, ఆధ్యాత్మిక లోతును ఆడియన్స్ కు క్లియర్ గా అర్థమయ్యేలా చెబుతోంది. కేవలం సినిమా కాదు, థియేటర్లను దేవాలయాలుగా మార్చే పవిత్ర దృశ్యంగా కనిపిస్తోంది. మునుపెన్నడూ లేని విధంగా భక్తి పారవశ్యంలో ఆడియన్స్ ను ముంచేయడానికి సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది.

